


దొడ్డు వడ్లకు రూ.500 బోనస్ లేదనడం దారుణం : హరీశ్‌రావు

PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd




పానీ... పరేషాని..?

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 144 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- బుధవారం 22 మే 2024

## 5 దశల్లో 310 సీట్లు మావే: అమిత్ షా

- రాష్ట్రంలో, కేంద్రంలో అధికారం మాదే
- రాష్ట్రంలో బాబూ రాజ్‌ను సాగనంపండి
- ఒడిశా ప్రజలకు అమిత్ షా విజ్ఞప్తి



**సంబల్‌పూర్/కియోన్‌ఝర్(ఒడిశా), మే 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** లోక్‌సభ ఎన్నికలకు చెందిన ఐదు దశలు పూర్తయిన తర్వాత బిజెపి ఇప్పటికే 310 సీట్లు గెలుచుకుందని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా జోస్యం చెప్పారు. బాబూ అధికారుల రాజ్యం) నుంచి రాష్ట్రాన్ని విముక్తం చేసి కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడేందుకు అనుమతించాలని ఒడిశా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. మంగళవారం సంబల్‌పూర్‌లో రెండు ఎన్నికల ప్రచార సభలలో ఆయన ప్రసంగించారు. ఈ ఎన్నికల్లో ఒడిశాలో కమలం వికసిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఆరవ విడత, ఏడవ విడత ఎన్నికలు పూర్తయిన తర్వాత బిజెపి 400కి పైగా సీట్లు గెలుచుకుంటుందని వివరాలు 2లో

## తిరుమలకు చేరుకున్న రేవంత్...



**హైదరాబాద్, మే 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సాయంత్రం తిరుమలకు వెళ్లనున్నారు. తన కుటుంబ సభ్యులతో కలిసి తిమరులలో వెంకటేశ్వరస్వామిని దర్శించుకోనున్నారు. ఇవాళ రాత్రి తిరుమలలో బస చేసి రేపు రేవంత్ హైదరాబాద్‌కు రానున్నారు. ఇతర కార్యక్రమాల కారణంగా పరిశ్రమల శాఖ సమీక్షను సిఎం రద్దు చేసుకున్నారు.

## ఇది తెలంగాణ దశాబ్ది..

### - కేటీఆర్ ఆసక్తికర ట్వీట్...



**హైదరాబాద్,మే 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ మాజీ మంత్రి, టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోషల్ మీడియాలో ఆసక్తికర పోస్టు పెట్టారు. "కేసీఆర్ పాలన సాక్షిగా ఇది తెలంగాణ దశాబ్ది" అంటూ ట్వీట్ చేశారు. ఆరున్నర దశాబ్దాల పోరాటం, మూడున్నర కోట్ల ప్రజల ఆకాంక్షలు, వేల బలి దానాలు, త్యాగాలు, ఉద్యమ సేనాని అకుంఠిత దీక్షతో ఉద్యమం విజయతీరాలకు చేరి స్వరాష్ట్రం సాక్షాత్కారమైందని కేటీఆర్ తన పోస్టులో పేర్కొన్నారు.ఉద్యమ నాయకుడే ప్రజాపాలకుడిగా స్వతంత్ర భారతదేశం మునుపెన్నడూ చూడని అభివృద్ధి నమూనా ఆవిష్కారం అయిందని తెలిపారు. వివరాలు 2లో

## తెలుగు రాష్ట్రాల్లో ఎన్ఐఏ సోదాలు




**హైదరాబాద్,మే 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలుగు రాష్ట్రాల్లో ఎన్ఐఏ మంగళవారం సోదాలు నిర్వహించింది. బెంగళూరు రామేశ్వరం కేఫ్ పేలుడు కేసులో నిందితుల కోసం గాలింపు చేపట్టింది. ఎపిలోని అనంతపురం జిల్లా రాయదుర్గంలో ఎన్ఐఏ దాడులు చేపట్టింది. పట్టణంలోని ఆత్మకూర్ వీధికి చెందిన రిటైర్డ్ హెడ్ మాస్టర్ అబ్దుల్ ఇంట్లో అధికారులు తనిఖీలు చేశారు. ఆయన కుమారుడు సోహెల్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతడు బెంగళూరులోని ఓ సాఫ్ట్ వేర్ కంపెనీలో పనిచేస్తున్నాడు. రామేశ్వరం పేలుడు నిందితులతో సంబంధాలు ఉన్నట్లు ఆరోపిస్తున్నారు.సోహెల్ ఎస్‌బిఐ ఖాతాలో ఇటీవల అధిక మొత్తంలో నగదు జమ కావడంతో అతని కుటుంబ సభ్యులను విచారించారు. అనంతరం అతడిని రాయదుర్గం వివరాలు 2లో

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

### - రైతులకు ఉప ముఖ్యమంత్రి భట్టి భరోసా



**హైదరాబాద్,మే 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో గతకొద్ది రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీటి పాలైంది. ధాన్యం అమ్మేందుకు మార్కెట్లకు తీసుకొచ్చినా.. సరైన సౌకర్యాలు లేకపోవటంతో వర్షానికి తడిసి మొలకెత్తుతున్నాయి. దీంతో అన్నదాతలు పరేషాన్ అవుతున్నారు. ఈ నేపథ్యంలో రైతులకు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గుడ్‌న్యూస్ చెప్పారు. తడిచిన ధాన్యం కూడా కొంటామని భరోసా ఇచ్చారు. ధాన్యం సేకరించిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తామన్నారు.గాంధీభవన్‌లో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ, అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని వారిని ఆదుకుంటామని చెప్పారు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వంపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని భట్టి సీరియస్ అయ్యారు. ఇది సరైన విధానం కాదని అన్నారు. అబద్ధాలు చెప్పడం బీఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు.సీజన్‌కు 15 రోజుల ముందు నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరిచి వడ్లను కొంటున్నామని ఆయన వెల్లడించారు. గతంలో కంటే ఎక్కువగా 7,215 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం కంటే ఎక్కువగా తాము కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ఎక్కువ ధాన్యం కొనుగోలు చేశామన్నారు. కొన్న ధాన్యానికి కేవలం మూడు రోజులలోనే రైతుల ఖాతాలలో నగదును జమ చేస్తున్నామని చెప్పారు.తడిచిన, మొలకెత్తిన ధాన్యాన్ని గత ప్రభుత్వం కొనలేదని భట్టి విమర్శించారు. తమ ప్రభుత్వంలో తడిచిన, మొలకెత్తిన ధాన్యానికి కూడా ఎంఎస్‌పీ ఇచ్చి కొంటామని అన్నారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని.. రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదని అన్నారు. రైతులందరూ ధైర్యంగా ఉండాలని సూచించారు. అలాగే రైతన్నలు ఆధునిక సాంకేతిను అందిపుచ్చుకోవాలని.. వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని అనుసరించాలని భట్టి కోరారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ పట్టెవరిదో మరి!

### - హీట్ పెంచుతున్న ఉప ఎన్నిక



**హైదరాబాద్,మే 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో మరో ఉప ఎన్నిక హీట్ పెంచుతోంది. వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉమ్మడి జిల్లాల పరిధిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ఈ నెల 30న జరగనుంది. కాగా, పోటీలో ఉన్న అభ్యర్థులు హెూరాహెూరీగా ప్రచారం చేస్తున్నారు. ఆయా పార్టీల నేతలు తమ అభ్యర్థుల గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. పట్టభద్రుల నియోజకవర్గం నుంచి 2021లో ఎమ్మెల్సీగా గెలుపొందిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఈ మధ్య జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. దీంతో తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఉప ఎన్నిక అనివార్యమైంది. మొత్తం 52 మంది ఈ స్థానానికి పోటీ పడుతుండగా, ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ నుంచి రాకేశ్ రెడ్డి,బీజేపీ నుంచి ప్రేమేందర్ రెడ్డి బరిలో ఉన్నారు.


#### కాంగ్రెస్‌కు సీపీఎం మద్దతు..

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి సీపీఎం మద్దతు తెలిపింది. ఈ మేరకు పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపునకు కృషి చేస్తామని, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో లౌకిక విలువలు, ప్రజాస్వామ్యం కోసం ఇండియా కూటమిలో భాగస్వామ్యమైన కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చామని పేర్కొన్నారు. అలాగే.. ఇప్పుడు కూడా బీజేపీని ఓడించడం కోసం కాంగ్రెస్‌తో కలిసి పని చేస్తామని తమ్మినేని వెల్లడించారు.

#### ఎమ్మెల్సీ స్థానాన్ని నిలబెట్టుకోవడంపై బీఆర్ఎస్ ఫోకస్

వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు భారత రాష్ట్ర సమితి యత్నిస్తోంది. తెలంగాణలో శాసనమండలి పునరుద్ధరణ అయినప్పటి నుంచి అక్కడ గులాబీ పార్టీ అభ్యర్థులే గెలుస్తూ వస్తున్నారు. దీంతో త్వరలో జరగనున్న ఉప ఎన్నికలోనూ పార్టీ అభ్యర్థిని గెలిపించుకునేందుకు బీఆర్ఎస్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇప్పటికే జిల్లాల్లో వివరాలు 2లో

## తెలంగాణలోని పది వర్సిటీలకు ఇన్‌చార్జ్ వీసీల నియామకం



**హైదరాబాద్,మే 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ పది యూనివర్సిటీలకు ఇన్‌చార్జ్ వీసీలుగా ఐఏఎస్ అధికారులను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. నేటితో గత వీసీల పదవీ కాలం ముగిసింది. బీఆర్ఎస్ ప్రభుత్వం 2021 మే 22న పది వర్సిటీలకు వీసీలను నియమించింది. ఓయూ, కాకతీయ, జేఎన్‌టీయూ, శాతవాహన, మహాత్మాగాంధీ, తెలంగాణ, వివరాలు 2లో

## ఢిల్లీ ప్రజలు పాకిస్తానీయుల్లా కనిపిస్తున్నారా?: కేజ్రీవాల్



# ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న రైతులు



**ఓదెల, మే 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గూడెం గ్రామంలో రైతులు అన్ని రకాల వడ్లకు ఎన్నికలకు ముందు ప్రతి క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిన తర్వాత ప్రస్తుతం మాట మార్చడం జరిగింది అన్నారు.సన్న రకాలకు మాత్రమే 500 రూపాయలు బోనస్ చెల్లిస్తామని క్రితం రోజు రాష్ట్ర క్యాబినెట్ చేసిన తీర్మానాన్ని గూడెం గ్రామ బిఆర్ఎస్ శాఖ తీవ్రంగా ఖండించారు.అప్పటి వాగ్దానంలో సన్న రకాలు, దొడ్డు రకాలు అని ప్రస్తావించకుండా వరిని పండించండి ఎంత ధాన్యమైనా కొంటాం,ప్రతి క్వింటాలకు 500రూపాయలు బోనస్ ఇస్తాను అని, సన్న రకాలు, దొడ్డు రకాలు అని తేడాలు మాట్లాడి, కేవలం సన్న రకాలకు మాత్రమే 500 చెల్లిస్తాం అనడం రైతు లోకాన్ని మోసం చేయడమే అవుతుంది అన్నారు.ధాన్యం ఏదైనా తేడాలు చూపకుండా 500 రూపాయల బోనస్ ను చెల్లించాలని గూడెం గ్రామ రైతుల తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గూడెం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఉప్క మల్ల చంద్రమౌళి, రైతు బంధు సమితి గ్రామ శాఖ కన్వీనర్ రేగుల సంపత్, తిప్పారపు మహేష్, రాజేందర్, సాగర్, కళ్యాణ్ రాజు, చిట్ల గణేష్, చింత నిప్పుల స్వామి, ఆషాడపు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత ఆత్మహత్య కేసులో ముగ్గురి అరెస్ట్




**పరకాల, మే 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మండలంలోని పోచారం గ్రామానికి చెందిన జూపాక జ్యోతిని 19న అదనపు వరకట్నం కోసం భర్త ప్రశాంత్ వేధింపులకు గురి చేయగా, తీవ్ర మనస్థాపన చెంది ఇంట్లో ఉన్న సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పోచారంలో జరిగింది. వెంటనే పరకాల ఏసిపి కిషోర్ కుమార్ దర్యాప్తు చేపట్టి కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా మంగళవారం ఆత్మహత్యకు కారకులైన ఆమె భర్త ప్రశాంత్, అత్త అహల్య, మామ రవి లను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం పరకాల కోర్టులో జడ్జి ముందు హాజరు పరిచినట్లు పోలీసులు తెలిపారు.

# ఇది తెలంగాణ దశాబ్ది..

(మొదటి పేజీ తరువాయి)

పల్లె, పట్నం తేడా లేకుండా ప్రగతి రథం పరుగులు తీసిందని, ఆహార ధాన్యాల ఉత్పత్తి నుంచి ఐటీ ఎగుమతుల వరకు రికార్డులు బద్దలయ్యాయని కేటీఆర్ వివరించారు. గుండెల నిండా జై తెలంగాణ నినాదం నింపుకుని గంగా జమునా తెహజీబ్‌కు సాక్షీభూతంగా నిలిచామని తెలిపారు.అవమానాలు ఎదుర్కొన్న గడ్డపైనే తెలంగాణ ఆత్మగౌరవ పతాకాన్ని ఎగురవేశామని.. కేసీఆర్ పాలన సాక్షిగా ఇది తెలంగాణ దశాబ్ది.. వెయ్యేళ్లయినా చెక్కుచెదరని పునాది.. జై తెలంగాణ అంటూ కేటీఆర్ భావోద్వేగాలతో స్పందించారు. జూన్ 2వ తేదీతో తెలంగాణ ఏర్పడి పదేళ్లు పూర్తి కానున్న నేపథ్యంలో ఆయన ఎక్స్ లో ఈ విధంగా పోస్టు చేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఎన్ఐఎ సోదాలు

(మొదటి పేజీ తరువాయి)

పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఉగ్రవాదులతో సంబంధాలపై విచారిస్తున్నారు. తెలంగాణలోని వికారాబాద్‌లో వ్యాపారవేత్తను ఎన్ఐఏ అదుపులోకి తీసుకుంది. పూణె కేంద్రంగా వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. గతం లో పలు నేరాలు చేసి శిక్షలు అనుభవిం చిన వ్యక్తిని ఎన్ఐఎ ప్రశ్నిస్తోంది. ఆంధ్ర, తెలంగాణలో మొత్తం ఐదుగురిని ఎన్ఐఏ అదుపులోకి తీసుకుంది. పూర్తి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

### గతంలోనూ సోదాలు

కాగా, గతంలోనూ ఎన్ఐఎ అధికారులు ఎపిలోని అనంతపురం పట్టణంలో అనుమానితుల ఇళ్లల్లో సోదాలు నిర్వహించారు. ఉగ్రవాదులతో సంబంధాలున్నా యనే ఆరోపణలపై కొందరిని అదుపులోకి తీసుకుని విచారించారు. తాజాగా, రాయదుర్గంలో సోదాలుచేయడంతోఒక్కసారిగాస్థానికంగా ఆందోళన నెలకొంది.




# 5 దశల్లో 310 సీట్లు మావే: అమిత్ షా

(మొదటి పేజీ తరువాయి)

ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఒడిశాలో కొద్ది మంది అధికారుల చేతుల్లో అధికార పగ్గాలు ఉన్నాయని అమిత్ షా ఆరోపించారు. ప్రస్తుతం సాగుతున్న అధికారుల పాలన ఈ ఎన్నికలతో అంతం అయిపోతుందని ఆయన చెప్పారు. కియోంఝర్ జిల్లాలో ఉన్న గనులు, ఖనిజ నిక్షేపాలు చాలావరకు లూటీ అయిపోయాయని, అయినప్పటికీ ఇక్కడి గిరిజనులకు ఎటువంటి ప్రయోజనాలు దక్కలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశ్వాప్తంగా ఎక్కడా ఉగ్రవాదం ఉండకూడదన్న ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోడీ చర్యలు తీసుకుంటున్నారని, పాక్ ఆక్రమిత కశ్మీరు అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ భారత్‌లో అంతర్భాగమేనని ఆయన స్పష్టం చేశారు. పాకిస్తాన్ వద్ద అణుబాంబు ఉందని కాంగ్రెస్, దాని నాయకులు భయపడెతుంటారని, కాని పాకిస్తాన్ ఉగ్రవాద కార్యకలాపాలకు గట్టిగా బుద్ధి చెప్పిన ప్రధాని మోడీ ఇటువంటి అణుబాంబు బెదిరింపులకు బెదిరే ప్రసక్తి లేదని అమిత్ షా వ్యాఖ్యానించారు.గత కాంగ్రెస్ ప్రభుత్వాలపై ధ్వజమెత్తుతూ గిరజనుల కోసం ఏఅవి ఏమీ చేయలేదని ఆయన విమర్శించారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రత్యేక గిరిజనుల వ్యవహారాల మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయగా ప్రధాని నరేంద్ర మోడీ ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో నక్సలిజాన్ని నిర్మూలించారని హెూం మంత్రి పేర్కొన్నారు. జిల్లా ఖనిజ ఫౌండేషన్(డిఎంఎఫ్)ను ఏర్పాటు చేసిన ప్రధాని మోడీ గిరిజన ప్రాంత అభివృద్ధి కోసం కొట్లాది రూపాయలు అందచేశారని ఆయన చెప్పారు. గత యుపిఎ ప్రభుత్వంలో గిరిజన వ్యవహారాల శాఖకు రూ.25,000 కోట్లు కేటాయించగా దాన్ని మోడీ ప్రభుత్వం రూ. 1.25 లక్షల కోట్లకు పెంచిందని ఆయన తెలిపారు. బిజెపి ప్రభుత్వం 740 ఏకలవ్య పాఠశాలలను ఏర్పాటు చేసిందని, అందులో లక్ష మంది విద్యార్థులు చదువుకుంటున్నారని అమిత్ షా తెలిపారు.ఈ పాఠశాలలలో దాదాపు 40,000 మంది ఉపాధ్యాయులను నియమించామని ఆయన వివరించారు. తునికాకు సేకరణ కూలీలకు బోనస్ లభిస్తుందని, వారి అటవీ ఉత్పత్తికి తగిన ధర లభిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. కియోంఝర్‌లో 500 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని, సంబల్‌పూర్‌లో మరో 500 పడకల ఆసుపత్రితోపాటు వైద్య కళాశాలను ఏర్పాటు చేస్తామని అమిత్ షా వగ్దానం చేశారు. తునికాకు కార్మికులకు పిఎఫ్ సైఔకర్యం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఒడిశా ప్రజల ఆత్మగౌరవాన్ని, భాషను, సంస్కృతిని, సంప్రదాయాలను బిజెడి ప్రభుత్వం అవమానిస్తోందని ఆయన ఆరోపించారు. బిజెపి రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఒక కష్టపడి పనిచేసే ఒక యువ ముఖ్యమంత్రిని ఒడియాకు అందచేస్తుందని ఆయన తెలిపారు. ఏడాదిన్నర లోగా రెండు లక్షల ఉద్యోగాలను కల్పిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.పూరీలోని జగన్నాథ స్వామి ఆలయాన్ని వాణిజ్య కేంద్రంగా మార్చడానికి నవీన్ పట్నాయక్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. పూరీలో మఠాలు, ఆలయాలు ధ్వంసం అయ్యాయని, జగన్నాథ ఆలయ నాలుగు ద్వారాలు ఇంకా తెరుచుకోలేదని అమిత్ షా తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన జగన్నాథుని రథయాత్రను నిలిపివేయడానికి కుట్ర కూడా జరిగిందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలోని ఖనిజ నిక్షేపాలను లూటీ చేసేందుకు ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఏ అవకాశాన్ని వదులుకోవడం లేదని అమిత్ షా ఆరోపించారు. ఒడిశాలో విలువైన ఖనిజ నిక్షేపాలు ఉన్నప్పటికీ వాటిని పరిరక్షించగల ముఖ్యమంత్రి రాష్ట్రానికి లేదని ఆయన ఆరోపించారు. పశ్చిమ ఒడిశా అత్యంత నిరాదరణకు గురయ్యిందని, బిజెపి అధికారంలోకి వస్తే అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ పట్టెవరిదో మరి!

(మొదటి పేజీ తరువాయి)

సమావేశాలు నిర్వహించడంతో పాటు మూడు ఉమ్మడి జిల్లాల నేతలతో హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారంలోనూ కేటీఆర్ స్పీడు పెంచారు.

### దృష్టిపెట్టిన బీజేపీ..


ఎమ్మెల్సీ ఉప ఎన్నికపై బీజేపీ ప్రత్యేక దృష్టి పెట్టింది. విజయమే లక్ష్యంగా వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. శాసనమండలిలో తమ బలం పెంచుకునేందుకు ఉప ఎన్నికల్లో గెలిచి సత్తా చాటాలని భావిస్తోంది. ఉద్యోగ, నిరుద్యోగ యువతకు కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి చేసిన మోసాలను వివరి స్తూ మండలిలో పట్టభద్రుల గళం వినిపించేందుకు తమ అభ్యర్థిని గెలిపించాలని కమలదళం అభ్యర్థి స్తోంది. ఆ పార్టీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి విజయం కోసం పార్టీ నేతలు ప్రచారం చేస్తున్నారు.

# తెలంగాణలోని పది వర్సిటీలకు ఇన్‌చార్జి వీసీల నియామకం

(మొదటి పేజీ తరువాయి)

పాలమూరు, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, తెలుగు యూనివర్సిటీ, జవహర్‌లాల్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ వర్సిటీల వీసీల పదవి కాలం నేటితో ముగియగా.. సీనియర్ ఐఏఎస్ అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఉస్మానియా యూనివర్సిటీకి దాన కిశోర్, జేఎన్టీయూ బాధ్యతలను బుర్ర వెంకటేశ్‌కు అప్పగించింది. కాకతీయ యూనివర్సిటీ ఇన్‌చార్జి వీసీగా వాకాటి కరుణ, అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ రిజ్వి, తెలంగాణ వర్సిటీకి సందీప్ సుల్తానియా, తెలుగు యూనివర్సిటీ బాధ్యతలను శైలజ రామయ్యర్‌కు అప్పగించింది. మహాత్మా గాంధీ వర్సిటీకి నవీన్ మిట్టల్, శాతవాహన సురేంద్ర మోహన్, జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్‌కి జయేశ్ రంజన్, పాలమూరు వర్సిటీ ఇన్‌చార్జి వీసీగా నదీం అహ్మద్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# ఢిల్లీ ప్రజలు పాకిస్థానీయుల్లా కనిపిస్తున్నారా?: కేజ్రీవాల్



**న్యూఢిల్లీ,మే 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా , ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ మధ్య వాగ్వాదాలు జోరు పెరుగుతోంది. నరేంద్రమోడీ వారసుడిగా అమిత్‌షా ఎన్నికైన కారణం గానే ఆయన దురహంకారం ప్రదర్శిస్తున్నారని , తాజాగా కేజ్రీవాల్ ఆరోపించారు. ఢిల్లీ ప్రజలను పాకిస్థానీయులతో అమిత్‌షా పోలుస్తున్నారని అన్నారు. కేజ్రీవాల్, రాహుల్‌వంటి నేతలు ఇండియా కంటే పాకిస్థాన్‌నే ఎక్కువగా మద్దతు చేస్తున్నారంటూ దక్షిణ ఢిల్లీలో అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను కేజ్రీవాల్ మంగళవారం నాడు తిప్పికొట్టారు. అమిత్‌షా సోమవారం నాడు ఢిల్లీ వచ్చారని, ఆయన ర్యాలీకి 500 మంది కంటే తక్కువ మంది హాజరయ్యారని అన్నారు. అమిత్‌షా తన ప్రసంగంలో దేశ ప్రజలపై నోరు పారేసుకున్నారని, ఆమ్‌ఆద్మీ పార్టీకి మద్దతు ఇచ్చేవారు పాకిస్థానీయులంటూ మాట్లాడారని చెప్పారు. ఢిల్లీ ప్రజలు ఆప్‌కు 62 సీట్లు ఇచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని, 56 శాతం ఓటింగ్‌లో భాగం ఇచ్చారని, వారంతా పాకిస్థానీయులా ? అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. అలాగే పంజాబ్ ప్రజలు 117 సీట్లలో 92 సీట్లు ఆప్‌కే ఇచ్చారని, వారు పాకిస్థానీయులా అని నిలదీశారు. గుజరాత్, గోవా, ఉత్తరప్రదేశ్, అసోం, మధ్యప్రదేశ్,సహా దేశం లోని పలు రాష్ట్రాల్లో ప్రజలు ఆప్‌ను ఆదరించారని, వారు కూడా పాకిస్థానీయులా అని అమిత్‌షాకు కేజ్రీవాల్ కౌంటర్ ఇచ్చారు. సోమవారం నాడు పూర్తయిన ఐదో విడత పోలింగ్ తర్వాత కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఇండియా కూటమికి 300కు పైగా సీట్లు వస్తాయని సర్వేలన్నీ చెబుతున్నాయని కేజ్రీవాల్ పేర్కొన్నారు.

# దొడ్డు వడ్లకు రూ.500 బోనస్ లేదనడం దారుణం : హరీశ్‌రావు





**హైదరాబాద్,మే 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** దొడ్డు వడ్లకు రూ.500 బోనస్ లేదనడం దారుణమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దొడ్డు వడ్లకు రూ.500 బోనస్ లేదనడం దారుణమన్న హరీశ్‌రావు.. హామీ ప్రకారం మిగతా పంటలకు కూడా బోనస్ ఇవ్వాలని కోరారు. యాసంగిలో 90శాతం రైతులు దొడ్డు వడ్లను పండిస్తారన్నారు.సన్న వడ్లకు బహిరంగ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్నదని.. సన్న వడ్లకు ప్రభుత్వం రూ.500 బోనస్ ఇవ్వాల్సిన పరిస్థితే రాదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 1.20కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పడుతుందని.. అన్నింటికి బోనస్ ఇవ్వాలంటే రూ.6వేలకోట్ల భారం పడుతుందని.. దాంటోనే సన్న వడ్లను తెరపైకి తెచ్చారని ఆరోపించారు. సన్నం వడ్లతో రూ.400 కోట్ల మాత్రమే ఖర్చవుతుందన్నారు. యాసంగిలో రైతులు సన్నం వడ్లు పండించరని.. పండించని వడ్లకు బోనస్ ఎలా ఇస్తారని నిలదీశారు. బోనస్ ఇవ్వకుండా ఉండేందుకు కాంగ్రెస్ సర్కారు కుట్రకు తెరతీసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా కింద ఎకరాకు ప్రభుత్వం రూ.2500 ఇవ్వాల్సి ఉందని.. వానాకాలానికి సంబంధించి ఎకరానికి రూ.15 వేల రైతుబంధు యాసంగి బకాయిలు సైతం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దొడ్డు వడ్లు కొనుగోలు చేస్తారా? లేదా? అంటూ ప్రశ్నించారు. దొడ్డు వడ్లకు బోనస్ ఇచ్చే వరకు ప్రభుత్వాన్ని వదిలిపెట్టమని స్పష్టం చేశారు. వడ్ల కొనుగోలులో ప్రభుత్వం విఫలమైందని హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రభుత్వం వడ్లు కొనకపోవడంతో రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్ముకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇక రైతుబంధు డబ్బులను జూన్ నెలలోనే వేయాలని.. రైస్‌మిల్లర్ల నుంచి కొనుగోలు చేసైనా సన్నబియ్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని మొలకలు రాక ముందే కొనుగోలు చేయాలని.. కొనుగోలు కేంద్రాల్లో లారీల నుంచి ధాన్యం దించే పరిస్థితి లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫైర్

**నల్లగొండ,మే 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ – ఖమ్మం – నల్లగొండ పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నపై బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ అభ్యర్థిని మండలికి ప్రశ్నించడం మానేసి.. తడిబట్టతో గొంతులు కోసే ప్రమాదం ఉంటదని ఆర్ఎస్పీ హెచ్చరించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఖమ్మం – వరంగల్ – నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్ రెడ్డికి మద్దతుగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు.బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్ రెడ్డి ఒక మేధావి.. ప్రగతిశీల భావాలున్న నాయకుడు. ఆయనను మండలిలోకి పంపించాలి. ఇది పార్టీ సభ కాదు.. ఇది ఒక మేధావుల సభ.. మేదోమధనం సభగానే చూస్తున్నాను. మేధావులు పట్టభద్రులు. ఈ రోజు దేశ ఆర్థిక వ్యవస్థలో అడుగు పెట్టిన వ్యక్తులు మీరు. మీ విలువైన ఓటుతో దేశ, రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పే సత్తా ఉన్న వ్యక్తులు మీరు. కాబట్టి మేధావి అయిన రాకేశ్ రెడ్డికి ఓటు వేయాలని ఆర్ఎస్పీ కోరారు.రాకేశ్ రెడ్డి రైతు కుటుంబంలో పుట్టి బిట్స్ పిలానీలో.. ఇంజినీరింగ్ చదివారు. గోల్డ్ మెడల్ సాధించారు. అమెరికా పోయి అత్యున్నత ఉద్యోగం చేశారు. అక్కడికి వెళ్లిన వారంతా అక్కడే ఉండిపోవాలనుకుంటున్నారు. కానీ ఈ రోజు రాకేశ్ రెడ్డి ఏడేండ్లు అమెరికాలో పని చేసి మాతృభూమిపై ప్రేమతో 2013లో తెలంగాణకు వచ్చారు. నాటి నుంచి నేటి వరకు రాజకీయాల్లోనే ఉంటున్నారు. ఆయన ఎన్నో బుక్స్ రాశారు. ఇండియన్ ఎకనామీ మీద చక్కటి పుస్తకం రాశారు. ఎన్నో పత్రికలకు వ్యాసాలు రాసిన విశ్లేషకుడు ఆయన అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు.ప్రశ్నించే గొంతుక నేను అని కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం చేసుకుంటున్నారు. ఆయన గురించి రెండు మూడు విషయాలు చెప్పాలి. ఎన్నికల అఫిడవిట్‌లో పొందుపరిచిన వివరాల ప్రకారం ఆయనపై 56 కేసులు ఉన్నాయి. చంపుతానని బెదిరించడం, అమ్మాయిల ఫోటోలను మార్ఫింగ్ చేసి, వారి నంబర్లను ఫేస్‌బుక్, యూట్యూబ్‌లో పెట్టి ప్రచారం చేయడం వంటి సంస్కారం లేని పనులు చేశారు కాంగ్రెస్ అభ్యర్థి. మీడియాను అడ్డం పెట్టుకుని ఎంతో మంది జీవితాలను ఆగం చేసిండు.

# పోస్టల్ అధికారుల నిర్లక్ష్యంతో ఉద్యోగం కోల్పోయిన యువకుడు



**కేసముద్రం,మే 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** పోస్టల్ అధికారుల నిర్లక్ష్యంతో ఓ యువకుడు ఉద్యోగాన్ని కోల్పోవాల్సి వచ్చింది. ఇంటర్వ్యూకి వచ్చిన కాల్ లెటర్‌ను ఆలస్యంగా అందించడంతో కోర్టులో జాబ్ పొందే అవకాశాన్ని కోల్పోయాడు.మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం గ్రామ శివారు సపావట్ తండాకు చెందిన జాటోత్ సంతోశ్ కుమార్ ఏపీలోని కర్నూలు జిల్లా కోర్టులో కంప్యూటర్ ఆపరేటర్, స్టెనో పోస్టులకు తాను దరఖాస్తు చేసుకున్నాడు. మెరిట్ ఆధారంగా ఇంటర్వ్యూకి కూడా సెలెక్ట్ అయ్యాడు. ఈ నెల 16వ తేదీన ఇంటర్వ్యూకి హాజరుకావాలని రిజిస్టర్డ్ పోస్టు ద్వారా కాల్ లెటర్‌ను కర్నూలు జిల్లా కోర్టు పంపించింది. అయితే ఇంటర్వ్యూ కాల్ లెటర్‌ను డెలివరీ చేయడంలో పోస్టల్ అధికారులు నిర్లక్ష్యం వహించారు. తాపీగా ఈ నెల 21వ తేదీ మధ్యాహ్నం కాల్ లెటర్‌ను అందించారు. ఇది చూసుకున్న సంతోశ్‌కుమార్ షాకయ్యాడు. పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఇంటర్వ్యూ తేదీ ముగిసిన తర్వాత కాల్ లెటర్‌ను అందించారని ఆవేదన వ్యక్తం చేశాడు. దీనిపై వరంగల్ డివిజనల్ పోస్టల్ సూపరింటెండెంట్‌కు ఫిర్యాదు చేశారు. ఇంటర్వ్యూ కాల్ లెటర్‌ను ఆలస్యంగా అందించి ఉద్యోగం రాకపోవడానికి కారణమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

# ఎమ్మెల్సీ బరిలో తాడిశెట్టి క్రాంతి కుమార్

- వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టబద్రుల శాసనమండలికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ - సామాజిక సేవకుడిగా ఉద్యమకారుడుగా గుర్తింపు - విద్యార్థి దశ నుంచే తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర - అంబేద్కర్, పూలే, పెరియార్ అడుగుజాడల్లో ముందుకు సాగడం - పలు విద్యార్థి ప్రజా సంఘాల మద్దతుతో ప్రచారం













**హసన్‌పర్తి, మే21 (పిసిడబ్ల్యూ న్యూస్):** తల్లిదండ్రుల అభ్యుదయ భావాలు ఓరుగల్లు దిక్కార వారసత్వాన్ని నరనరాల జీర్ణించుకున్నారు. సామాజిక తెలంగాణ బహుజన ఉద్యమకారుడు విద్యావేత్త తాడిశెట్టి క్రాంతి కుమార్. హన్మకొండ కుమార్పల్లికి చెందిన క్రాంతి కుమార్ చిన్నతనం నుండి అంబేద్కర్, పూలే, పేరియర్ అడుగుజాడల్లో నడుస్తున్నారు. విద్యార్థి దశ నుండే తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేశారు. అనేక నిర్బంధాలు ఎదురైనా ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టిన వెనుకడుగు వేయలేదు ఇన్ఫోసిస్ లో ఉద్యోగం వచ్చినప్పటికీ దానిని వదులుకొని స్వరాష్ట్ర సాధన కోసం అనునిత్యం శ్రమించారు. ఉన్నత విద్యావంతుడిగా ఉద్యమకారుడుగా బహుజన వాదిగా విద్యాసంస్థల అధినేతగానే గాక అనేక సేవా కార్యక్రమాలలో ఈ ప్రాంత ప్రజలకు మంచి సన్నిహితుడిగా నిలిచారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల శాస్త్రమండలి స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. పలు విద్యార్థి ప్రజా సంఘాల మద్దతుతో నామినేషన్ వేసిన క్రాంతి కుమార్. తనదైన శైలి ప్రచారంలో పట్టభద్రులకు దగ్గర అయ్యే ప్రయత్నం చేస్తున్నారు తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే విద్యార్థులు నిరుద్యోగులు యువకుల, ఆశలు ఆశయాలకు అనుగుణంగా పర్యవేక్షిస్తూ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేస్తానని హామీ ఇస్తున్నారు.

### ఆదర్శ కుటుంబం

తాడిశెట్టి క్రాంతి కుమార్ తల్లిదండ్రులు తాడిశేట్టి సూర్య కళ, రాజేశ్వరరావు దంపతులు హన్మకొండ వరంగల్ ప్రాంతాల్లో ప్రజలందరికీ సుపరిచితుడు 1973లో కులాంతర వివాహం చేసుకొని ఆదర్శంగా నడిచారు. అనేక బహుజన ఉద్యమాలకు నాయకత్వం వహించారు అసమానతలు లేని నవ సమాజ నిర్మాణం కోసం జీవితాంతం కృషి చేశారు ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న ఉద్యమంలో అత్యంత క్రియాశీలక పాత్ర పోషించారు ప్రత్యేక రాష్ట్రం కోసం పరితపించిన రాజేశ్వరరావు నిత్యం అరెస్టు నిర్బంధాలను ఎదుర్కొన్నారు కేసుల పాలై పోలీసుల లాఠీ దెబ్బలు తిన్నారు హన్మకొండలోని మిషన్ ఆస్పటల్ పక్కన తెలంగాణ తల్లి విగ్రహాన్ని స్వయంగా ఏర్పాటు చేసి అప్పటి ఉద్యమకారులతో ఆవిష్కరించి అనేక మందితో ఉద్యమ స్ఫూర్తిగా రగిలించారు తెలంగాణ ఉద్యమ రథసారథి టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ నాటి టిఎన్జీవోఎస్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామి గౌడ్ తో పాటు ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ చేతులమీదుగా తెలంగాణ తల్లి విగ్రహానికి భూమి పూజ జరిపించారు తాడిశెట్టి రాజేశ్వరరావు 1991లో తెలంగాణ ఆంధ్ర వాడికి దుబాయిగా మారుతుందని హనుమ కొండలోని పబ్లిక్ గార్డెన్ టౌన్ హాల్లో భారీ సభను ఏర్పాటు చేశారు ఆనాటి నాయకులు దాస్యం ప్రణయ్ భాస్కర్ బసవరాజు సారయ్య జంగభద్రయ్య లాంటి వారిని ముఖ్య అతిథులుగా ఆహ్వానించి భారీ ఎత్తున తెలంగాణ ఉద్యమం పై అవగాహన కల్పించారు.

### పోరాట వారసత్వం

సారా వ్యతిరేక ఉద్యమంతో పాటు మహిళా విద్యాభివృద్ధికి అనేక పోరాటాలు చేపట్టారు తాడిశెట్టి సూర్యకళ అంబేద్కర్ పూలే పెరియర్ జీవిత చరిత్ర పుస్తకాలను సొంత ఖర్చుతో అచ్చులు వేయించి వేలాది మందికి పంచిపెట్టారు 1990 దర్శకంలో హనుమకొండ ప్రాంతంలో మహిళలను కూడగట్టి తొలి మహిళ మండలను ఏర్పాటు చేసి సంస్కరణలకు బదులుగా నిలిచారు బతికున్నప్పుడే కాదు చనిపోయి కూడా పదిమందికి ఉపయో గపడాలన్న గొప్ప సంకల్పం సూర్య కలది అందుకే మరణాంతరం తన నేత్రాలను ఎల్వి ప్రసాద్ కంటి హాస్పిటల్ కు పార్థివ దేహాన్ని కెఎంసికి అప్పగించారు కుటుంబ సభ్యులు సమాజమే కుటుంబంగా భావించిన తల్లిదండ్రుల అడుగుజాడల్లోని క్రాంతి కుమార్ సాగిపోతున్నారు రెండు దశాబ్దాలుగా ఓరుగల్లు కేంద్రంగా అనేక ప్రజా సంఘాలకు ఉద్యమాలకు బహుజన పోరాటాలకు నేతృత్వం వహిస్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు అంతేకాక తన తల్లిదండ్రుల మాదిరిగానే 2016 డిసెంబర్ 24న పేరియర్ వర్ధంతి సందర్భంగా క్రాంతి కుమార్ సుప్రజను ఆదర్శ వివాహం చేసుకున్నారు. 2023లో మళ్ళీ పెరియర్ వర్ధంతి రోజే క్రాంతికుమార్ తమ్ముడు కార్తీక్ తన సహచరిగా వైష్ణవి ని స్వామివాహన వివాహం చేసుకొని ఆదర్శంగా నిలిచారు

### ఉద్యోగం వదిలి ఉద్యమంలోకి...

తాడిశెట్టి క్రాంతి కుమార్ ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు కుమార్పల్లి లో న్యూ లయోలా పాఠశాలలలో చదివి ఇంటర్, డిగ్రీ బిఎడ్ హన్మకొండలోనే పూర్తి చేశారు ఇన్ఫోసిస్ లో ఉన్నత ఉద్యోగం వదిలేసి మలి దశా తెలంగాణ పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారు అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు ముఖ్యంగా లాక్ డౌన్ కాలంలో ఏటూరు నాగారం పరిసర ప్రాంతాల్లో కనీసం వాహనాలు వెళ్లలేని ప్రాంతాల్లోకి కాలినడకన వెళ్లి స్మైల్ కిట్టు పేరుతో 21 రకాలు నిత్యవసర వస్తువులను వేలాది మంది గిరిజన కుటుంబాలకు అందించి మానవత్వం చాటుకున్నారు అలాగే తండాల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందిస్తూ స్టడీ సెంటర్లు ఏర్పాటు చేస్తూ విద్య వైద్య వ్యాప్తికి తన వంతుగా కృషి చేస్తున్నారు తనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే తన సగం జీతం విద్య వైద్య వ్యాప్తి కోసం అనగారిన వర్గాల అభివృద్ధి కోసం ఖర్చు పెడతానని క్రాంతి కుమార్ తెలిపారు. అలాగే రైతులు విద్యార్థులు మహిళా సమస్యలపై గొంతు ఎత్తి అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇస్తు పట్ట భద్రులందరూ 33 వ నంబర్ మొదటి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# నిషేధ గంజాయిని స్వాధీనం చేసుకున్న ఆప్కారి పోలీసులు

- లభించిన వాటిలో డమ్మీ పిస్టల్ ఆకారంలో లైటర్లు, గంజాయి ప్యాకెట్లు




**తొర్రూర్ ప్రతినిధి, మే 21 (పిసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం గంజాయి పై నిషేధం విధించిన కొన్ని ప్రాంతాలలో విన్నూత పద్ధతిలో గంజాయి లభిస్తూనే ఉంది. గంజాయి స్మగ్లర్లు మాత్రం కొత్త కొత్త పద్ధతులను ఎంచుకోవడం వారి పని వారిదే అన్నట్లుగా అమ్మకాల కోసం సిద్ధం చేస్తున్నారు. ఆప్కారి అధికారులు వారి పద్ధతిలో పట్టణాలు, గ్రామాలు ,పల్లెల్లో కూడా తనకి లు నిర్వహిస్తున్నప్పటికీ ఇంకా కూడా వీరి కంట పడకుండా అమ్ముకునే ప్రయత్నంలో స్మగ్లర్లు ఉండటం విశేషం. మహబూబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని కస్నా తండా నూతన గ్రామపంచాయతీలో నమ్మదగిన సమాచారం మేరకు ఆప్కారి అధికారులు కస్నాతండాకు వెళ్లడంతో వీరికి ఉన్న సమాచారం ప్రకారం బానోతు సోమన్న స్థలంలో డమ్మీ పిస్టల్ ఆకారంలో ఉన్న లైటర్లు, గంజాయి ప్యాకెట్లు స్వాధీనపరుచుకున్నారు పట్టుబడిన గంజాయి 30 ప్యాకెట్లు దొరికినట్లు సమాచారం. వీటి విలువ సుమారు 30 నుండి 40 వేల వరకు ఉండవచ్చని భావిస్తున్నారు .పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఆప్కారి పోలీసులు తెలిపారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హయాంలోనే సైన్స్ అండ్ టెక్నాలజీ రంగం అభివృద్ధి




**హనుమకొండ ప్రతినిధి, మే 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ తో కలిసి దివంగత మాజీ స్వర్గీయ రాజీవ్ గాంధీ కి వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ చూపిన బాటలో మనం నడవాలని అతి చిన్న 40 సంవత్సరల వయసులో ప్రధానిగా బాధ్యతలు చేపట్టి సైన్స్ ను డెవలప్మెంట్ చేయడం కంప్యూటర్ రంగాన్ని మరియు టెలిఫోన్ రంగాన్ని టెక్నాలజీని భారతదేశానికి పరిచయం చేయడం,రాజీవ్ గాంధీ సేవలు గుర్తుచేస్తూ ఆ మహనీయుడు ప్రజాదరణ పొందిన ప్రజా నేత అని రామకృష్ణ అన్నారు. తెలంగాణ రాష్ట్రము లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సలహాలతో కాంగ్రెస్ కార్యకర్తలు అందరం నిత్యం ప్రజల్లో ఉండి వారి సమస్యలు తీర్చాలన్నారు. ఈ కార్యక్రమం లో అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత రత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి

**మరిపెడ, మే 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** మరిపెడ పట్టణ అధ్య క్షుడు ఎస్కే తాజుద్దీన్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి నిర్వహించారులి .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూక్యా వెంకన్న,సోమన్న గౌడ్,జాటోత్ సురేష్ నాయక్,అక్కినపల్లి వెంకట్ సాయి,జోగి రెడ్డి సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్, రవి,గడ్డం మల్చూర్,షేక్ సిరాజ్,గంగుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# రెండు లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలి

- సన్న వడ్లు,దొడ్డు వడ్లు అన్న తేడా లేకుండా ప్రతి క్వింటాలకు 500 రూపాయల బోనస్ను వెంటనే అమలు చేయాలి



**గంగాధర, మే 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్ప దండి నియోజకవర్గం గంగాధర ఈరోజు చొప్పదండి బిజెపి పార్టీ ఆధ్వర్యంలో చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్ అధ్యక్షతన గంగాధర X రోడ్ మధురానగర్ బిజెపి కార్యాలయంలో "రైతన్న కోసం- బిజెపి రణభేరి" రైతులు ఎదుర్కొన్నటువంటి సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను నెరవే ర్చుడం వైఫల్యం చెందడానికి నిరసనగా బీజేపీ రణభేరి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్, చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారం లోకి రాకముందు ప్రతి క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇస్తా నని అధికారులకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సన్న వడ్లకు మా త్రమే 500 రూపాయల బోనస్ ఇస్తానని రైతులను మరోసారి మోసం చేయాలని చూస్తుందని ఈ సందర్భంగా అన్నారు. యాసంగి సీజన్ వడ్ల కొనుగోళ్లు ప్రారంభమైనందున 2 నెలలు పూర్తి అవుతున్న వడ్ల కొనుగోలు పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది అని అకాల వర్షాల వలన వడ్లు కొనుగోలు ఆలస్యం కావడం వలన రైతులు వరి ధాన్యాన్ని అమ్ముకోలేక వడ్ల కొనుగోలు కేంద్రాలలోనే మొలకలు ఎత్తే పరిస్థితి వచ్చింది అని ఈ సందర్భంగా అన్నారు.అట్లాగే కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ రైతు భరోసా కింద రైతులతోపాటు కౌలు రైతులుకు ఎకరాకు రూ.15 వేలు, భూమి లేని వ్యవసాయ కూలీలలకు రూ.12 వేలు ఇవ్వాలి. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలి. మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకానక్కి వ్యవసాయ పంటలకు అనుసంధానం చేయాలి.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు కమిషన్‌ను ఏర్పాటు చేయాలి. సమగ్ర పంటల బీమాన అమలు చేసి రైతులతోపాటు రైతు కూలీలు, భూమిలేని రైతులకు సైతం బీమా పథకాన్ని వర్తింపజేయాలి.రైతులకు ఇచ్చినటువంటి ప్రతి హామీని వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునివ్వడం జరుగుతుం దని అన్నారు.ప్రతి రైతు పక్షాన భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా రైతులను కలుపు కొని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని సందర్భంగా అన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

**- చిట్యాల మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్**



**చిట్యాల, మే 21 (పిసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్-ఖమ్మం-నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి చిట్యాల మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రచార చేయడం జరిగింది ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా ప్రజా జీవితానికి అంకితమై ఎన్నో ఒడిదుడుకులు ఏర్పరచుకొని విద్యార్థి దశ నుండి విద్యార్థి సమస్యల కోసం పోరాటం చేయడం జరిగిందని అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో కూడా క్రియాశీలంగా వ్యవహరించారని మేధావులు ఒకసారి ఆలోచించి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ప్రేమేందర్ రెడ్డి ని గెలిపించి ఈ రాష్ట్రం నుండి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ఒక బహుమతిగా ఇవ్వాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో.బిజెపి సీనియర్ నాయకులు.గుండ సురేష్ .సాద సదానందం. యువ మోర్చా మండలాధ్యక్షుడు మైదాం శ్రీకాంత్. కిసాన్ మోర్చా మండలాధ్యక్షుడు రాయని శ్రీనివాస్. ఎస్టి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కింసార పు ప్రభాకర్ చింతల రాజేందర్ లటికే స్వామి.తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి



**సీరోలు, మే 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోండపల్లి కరుణాకర్ రెడ్డి అధ్వర్యంలో రాజీవ్ గాంధీ 33వ వర్ధంతిని నిర్వహించి నివాళులర్పించడం జరిగింది. అదే విధంగా మాట్లాడుతూ ఈనెల 27 న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలో పట్టపద్దుల కోసం ప్రశ్నించే గొంతు వరంగల్ ఖమ్మం నల్గొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న ను మొదటి ప్రాధాన్యతగా ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండల నాయకులు, గ్రామాల వారిగా కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎంజెయు వార్షికోత్సవ వేడుకను విజయవంతం చేయండి

**- తెలంగాణ మాల జర్నలిస్టల యూనియన్ జిల్లా అధ్యక్షులు చందా శ్రీనివాస్**

**కురవి, మే 21(పిసిడబ్ల్యూ న్యూస్):** జూన్ 6న మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వరా స్వామి దేవస్థానం సమీపంలో జరుగు తెలంగాణ మాల జర్నలిస్ట్ ల యూనియన్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని తెలంగాణ మాల జర్నలిస్టల యూనియన్ జిల్లా అధ్యక్షులు చందా శ్రీనివాస్ కోరారు. మంగళవారం కురవి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆ సంఘం సమావేశంలో అయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. జూన్ 6న జరుగు వార్షికోత్సవ వేడుకలకు రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమైన మాల జర్నలిస్ట్ లు, ప్రొఫెసర్స్ ముఖ్యఅతిధిగా పాల్గొంటారని తెలిపారు. మహబూబాబాద్ జిల్లా లోని మాల జర్నలిస్ట్ లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చందా శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ మాల జర్నలిస్ట్ ల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి సహాదేవ్ బేతమల్ల, జిల్లా సహాయ కార్యదర్శి లు కొప్పుల శ్రీనివాస్, గండమాల రోషయ్యలు పాల్గొన్నారు.



# నిరుద్యోగులకు పరిష్కారం కావాలంటే రాకేష్ రెడ్డిని ఎమ్మెల్సీగా భారీ మెజారిటీతో గెలిపించండి

**- బిఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జురి పిచ్చిరెడ్డి**
**- బిఆర్ఎస్ కురవి మండల అధ్యక్షుడు తోట లాలయ్య**
**- బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్**

**కురవి, మే 21(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 27న జరుగనున్న వరంగల్, ఖమ్మం ,నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకుని భారత రాష్ట్ర సమితి బలపర్చిన ఏనుగుల రాకేష్ రెడ్డి కి మద్దతుగా సిరోల్ మండల పరిధిలోని గ్రామాల్లో ప్రచారం నిర్వహించి,పట్టభద్రుల సమావేశం నిర్వహించారు.వారి విలువైన మొదటి ప్రాధాన్యత ఓటును అభ్యర్థించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం కావాలంటే,ప్రశ్నించే గొంతు అయిన రాకేష్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.మోసకారి తీన్మార్ మల్లన్న ను గెలిపిస్తే పట్టభద్రులను నట్టేట్ట ముంచుతాడాని అన్నారు. ప్రశ్నించే గొంతు అని గొంతు చించుకుంటున్న మల్లన్న అధికార పక్షంలో ఉండి ఎట్లా ప్రశ్నిస్తాడని అన్నారు.మీడియాను అడ్డుపెట్టుకొని కోట్లు సంపాదించిన మల్లన్నను చిత్తుగా ఓడించాలని పట్టభద్రులకు పిలుపునిచ్చారు. ఈ నెల 23 న మరిపేడ లో జరిగే నియోజకవర్గ స్థాయి పట్టభద్రుల సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీరోల్ మండల ముఖ్య నాయకులు పెద్ది వెంకన్న,తేజావత్ భోజ్యనాయక్, అనిల్ రెడ్డి,జలగం వెంకన్న, తగరం వెంకన్న,మక్కల వెంకన్న, మక్కా గోపన్న, ఉపేందర్,



సహదేవ్,కొత్తకొండ శ్రీనివాస్ ఈ సమావేశంలో పట్టభద్రులు నీలారపు మల్లయ్య,కస్నాబోయిన నరేష్,ఈర్ల కోటిలింగం,తేజావత్ మహేష్,జలగం శివ,జలగం స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులంతా ఏకంకండి... మీకు మద్దతుగా మేముంటాం

**- వడ్లపై బోనస్ కింటాకు 500 ఇచ్చే వరకు సీఎంను నిలదీయండి - క్యాంప్ కార్యాలయం ప్రెస్‌మీట్‌లో వెల్లడించిన మాజీ మంత్రి**

**తొర్రూరు ప్రతినిధి, మే 21 (పీసీడబ్ల్యు న్యూస్):**వడ్లకు మద్దతు ధర ఇచ్చి రైతులను ఆదుకోండి. ఎన్నికలకు ముందు ఒక మాట ,ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఒక మాట, రైతులతో ఆడుతున్న రేవంత్ రెడ్డి ఆట. రైతులంతా ఏకం కండి వడ్లకు మద్దతు ధర ఇచ్చేవరకు దానితోపాటు దొడ్డు వడ్ల కూడా 500 బోనస్ ఇచ్చే వరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీయండి అంటూ మంగళవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలో గల బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. రైతులు కష్టపడి పండించిన పంటను సకాలంలో ప్రభుత్వం కొనుగోలు చేయక అకాల వర్షాలకు తడిసి ముద్దవుతున్న ధాన్యాన్ని చూసి రైతులు ఆరుకాలం కష్టించి పండించిన వడ్లను ప్రైవేటు వ్యాపారస్తులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు. ఈనెల 27వ తేదీ ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత రైతుల పక్షాన నిలబడతామని రైతులంతా ఏకం కండి మీ వెంట మేముంటాం అని రైతులకు భరోసా ఇస్తున్నారు. 27వ తేదీ జరగనున్న ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో విద్యావంతులందరూ బిఆర్ఎస్ కి పోటీ చేస్తున్న విద్యావంతున్ని గెలిపించాలని కోరారు. 23వ తేదీ గురువారం తొర్రూరు పట్టణం కి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, బిఆర్ఎస్ నుండి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థి



తోపాటు మరికొందరు ప్రముఖులు తొర్రూరుకు రానున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల జెడ్పిటిసి, ఎంపీపీ, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిపించండి

**- నిరుద్యోగుల సమస్య పరిష్కారానికి కృషి**
**- జాబ్ క్యాలెండర్ విడుదలకు సిద్ధం**
**- పరిశ్రమల్లో స్థానికులకు 80% ఉద్యోగాలు**
**- ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి ఐతగోని రాఘవేంద్ర గౌడ్**

**ఖమ్మం, మే 21 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో గత పదేళ్లుగా పట్టిపీడిస్తున్న నిరుద్యోగ సమస్యకు పరిష్కారం కావాలంటే నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని ఐతగోని రాఘవేంద్ర గౌడ్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ... అవకాశవాదంగా ఉద్యోగాల పేరుతో రాజకీయ పార్టీలు నిరుద్యోగులను నిలువునా మోసం చేస్తున్నాయని విమర్శించారు. ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేస్తే మార్పు తప్పకుండా వస్తుందన్నారు. గత పదహారేళ్ల జర్నలిస్టుగా ప్రజా సమస్యలపై గళమెత్తుతూ పనిచేస్తున్నానని అన్నారు. ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఉపఎన్నికల్లో 20వ నెంబర్ కు మొదటి ప్రాధాన్యతను ఇచ్చి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తాను గెలిస్తే పరిశ్రమలలో స్థానికులకు 80 శాతం ఉద్యోగ అవకాశాలకు కృషి చేస్తానని, జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని, ప్రభుత్వ టీచర్లకు ప్రమోషన్లు, ట్రాన్స్ పర్ల ప్రక్రియ సజావుగా జరిగే విధంగా కృషి చేస్తానని, ప్రభుత్వ ఉద్యోగులందరికీ పాత పింఛన్ విధానం, జీవో నెంబర్ 46 రద్దుకు కృషి చేస్తానని, అర్హులైన జర్నలిస్టుల అందరికీ ఇంటి నిర్మాణం, 50 లక్షల ప్రమాద బీమా, నెలసరి జీతానికి కృషి




చేస్తానని అన్నారు. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ హెల్త్ కార్డులు, పట్టభద్రులైన నిరుద్యోగులకు కనీస భృతి 10 వేల రూపాయలు ప్రతినెల వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో రాకేష్, జయంత్, ఉమేష్, సాయి శివ, డాక్టర్ విద్యా రాణి తదితరులు పాల్గొన్నారు.

# పానీ... పరేషాని..?

**- అడుగంటుతున్న వాగులు ,చెరువులు, కుంటలు**
**- రాష్ట్రమంతా ఇదే పరిస్థితులు,**
**రానున్న కొద్ది రోజుల్లో మంచినీటి కష్టాలు..?**





**తొర్రూర్ ప్రతినిధి, మే 21 (పిసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో రైతులకు పానీము పరేషానిగా మారిందని మదన పడుతున్నారు రైతులు. ప్రకృతి వైఫల్యం వలన సమయానికి పడని వర్షాలతో తెలంగాణ రాష్ట్ర మొత్తం ప్రాజెక్టులు, చెరువులు ,కుంటలు భూగర్భ జలాలు అడుగంటటంతో సకాలంలో వరి నాట్లు వేసుకోవాలనుకున్న రైతులు ఆకాశంలో ఉన్న మేఘాల వైపు ఎదురుచూస్తున్నారు. ఈనెల 25వ తేదీన రోహిణి కార్తి రావటం చెరువులో , కుంటల కింద ఉన్న పంట పొలాలను దుక్కులు దున్నుకునేందుకుసమయం వచ్చిన నీరు లేకపోవడంతో నిరాశ తో పంట పొలంలో ఏమి చేయలేక మిన్న కుండి పోతున్నామని అన్నారు. బోరు బావులు ఉన్న ప్రాంతాలలో ఇప్పటికే కొన్ని మండలాలలోని రైతులు వరి నార్లు వేసుకుని నాట్లు కూడా వేసుకుంటున్నారు. పంట చేతికి వచ్చే సమయంలో గాలి దుమారాలు అకాల వర్షాలతో వరి పంట దెబ్బతింటుంది అని ఆలోచనతోటి అందుబాటులో నీరు ఉండటం వలన వరి నాట్లు వేసుకుంటున్నామని పేర్కొంటున్నారు. వారం రోజుల క్రితం పడిన అకాల వర్షాలకు కొన్ని జిల్లాలలో చెరువులో నీరు నిల్వ ఉండటంతో మిగతా జిల్లాలలో కూడా అకాల వర్షాలు పడి ఉంటే రైతులకు కొన్ని కష్టాలు తీరేవని అనుకుంటున్నారు. ఈ అకాల వర్షాల వలన కొందరు రైతులకు భారీ నష్టాలు తెచ్చి పెట్టినప్పటికీ పంట పొలాలలో ఖాళీగా ఉన్న వారికి మాత్రం దుక్కులు దున్నుకునే అవకాశం కలిగిందని కొందరు ఆనందం వ్యక్తం చేశారు. సకాలంలో వర్షాలు పడకపోతే రైతులకు పానీబి పరేషానిగానే మారుతుందని ఇదిలాగే కొనసాగితే తాగునీటి కష్టాలు కూడా ఏర్పడే అవకాశాలు లేకపోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పట్టభద్రులారా ! తీన్మార్ మల్లన్నకి పట్టం కట్టండి

**- పిఆర్‌టీయు వ్యవస్థాపక అధ్యక్షుడు**
**శ్రీ గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి**

**ఖమ్మం, మే 21 (పీసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):**ప్రశ్నించే గొంతుక, సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తి , రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా మద్దతు ప్రకటించిన నిరుద్యోగుల ఆశాకిరణం తీన్మార్ మల్లన్న కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిఆర్టియు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు . స్థానిక ఖమ్మం నగరంలో విష్ణు వైభవ్ అపార్ట్మెంట్లో జరిగిన ఉపాధ్యాయ , పట్టభద్రుల సమావేశంలో తీన్మార్ మల్లన్నతో కలిసి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ సమస్య పట్టైనా అవగాహన కలిగి నిరుద్యోగులకు , ఉద్యోగులకు , ఉపాధ్యాయులకు సముచిత న్యాయం చేసే ఏకైక వ్యక్తి తీన్మార్ మల్లన్న . మండలికి పంపిస్తే అన్ని సమస్యల్ని పరిష్కరించుకునే అవకాశం కలుగుతుందని వారు తెలిపారు . ఈ సందర్భంగా అదే సమయంలో తీన్మార్ మల్లన్న అపార్ట్మెంట్ కి విచ్చేసిన సందర్భంలో ఆత్మీయ కలయిక జరిగింది . ఈ సమావేశంలో పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గార్లపాటి ఉమాకర్ రెడ్డి , పార్వతి సత్యనారాయణ , రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి బాలాజీ , టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రామారావు , టి.ఆర్.టి.వి తెలంగాణ ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మట్టా శ్రీనివాసరావు , కొమ్మినేని అనిల్ కుమార్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోళ్ళ సుధాకర్ రెడ్డి , మహమ్మద్ జావీద్ మియా , ముత్తినేని సురేష్ మరియు



అంజాద్ , కృష్ణార్జున రావు , దేవేందర్ , వెంకట్రావు , శిరీష , కలసాని సంధ్య తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ లీడర్ షిప్ అవార్డునీ అందుకున్న సేవా తరుణి అధ్యక్షురాలు వజినపల్లి శైలజ







**తొర్రూరు, మే 21(పిసిడబ్ల్యూ న్యూస్):** సమాజంలో అవసరార్థులకు స్వచ్ఛంద సేవలు అందించడంలో సఫలీకృతమైన సందర్భాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి అధ్యక్షురాలు వజినపల్లి శైలజ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ లీడర్ షిప్ అవార్డును అందుకున్నారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన తెలంగాణ పరిధిలోని ఎనిమిది జిల్లాల లయన్స్ క్లబ్ మల్టిపుల్ కన్వెన్షన్ 2023 - 2024లో లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు ఈ అవార్డును అందజేసి శైలజ ను సత్కరించారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వేదికగా ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు సమాజంలో అవసరార్థులకు నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నామని తన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని తను సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. 320 ఎఫ్ జిల్లా గవర్నర్ ఎన్. వెంకటేశ్వరరావు, పూర్వ గవర్నర్ తమ్మెర లక్ష్మీనరసింహారావు, రీజియన్ చైర్పర్సన్ డాక్టర్ వి. శారద, జోన్ చైర్పర్సన్ డాక్టర్ ఎస్. నాగవాణి అభినందనలు తెలిపారు.

# మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ రాజీవ్ గాంధీకి ఘన నివాళులు

**బయ్యారం, మే 21(పిసిడబ్ల్యూ న్యూస్):** నవభారత నిర్మాణం కోసం భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపేందుకు సాంకేతిక పరంగా విశేష సేవలందించిన దివంగత మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో నవ శకానికి నాంది పలికిన నాయకుడు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో ప్రపంచ స్థాయిలో భారతదేశాన్ని ముందుకు నడిపించిన గొప్ప ప్రధాని వారని కొనియాడారు.ఈ



కార్యక్రమంలో మూలకూరి వీరరెడ్డి, కిషన్ నాయక్, జూలకంటి సీతారాంరెడ్డి, వేల్పుల శ్రీనివాస్, భూక్యా లక్ష్మి,తగిర సత్తిరెడ్డి, తగిర నిర్మలా రెడ్డి, బోడ రమేష్, వెంకటపతి, నాగరాజు, గుంజ వీరాస్వామి,చెరుకుపల్లి నర్సయ్య,, పెద్దిని వెంకటేశ్వర్లు, సతీష్,సూరం రవీందర్ రెడ్డి,పగడాల శ్రీనివాస్, బండి యాదగిరి,చల్ల గోవర్ధన్, గంద్రాతి భాస్కర్ రెడ్డి, పృథ్వి నాయక్, తదితరులు నివాళులు అర్పించారు.

# సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కుర్సం వజ్జయ్య (అశోక్) విడుదల

**బయ్యారం, మే 21(పిసిడబ్ల్యూ న్యూస్):** న్యూడెమోక్రసీ నాయకుడు అశోక్‌ని 14-02-2024న ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం కోయచెలక గ్రామం శివారులో సాయంత్రం 5:30 గంటల సమయంలో పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అశోక్ పై పూసపల్లి కుట్ర కేసు మోపి నేటి వరకు ఖమ్మం జిల్లా జైలులో నిర్బంధించారు.తనపై మోపిన తప్పుడు కేసులు అన్నింటికీ మహబూబాబాద్, ఇల్లందు, కొత్తగూడెం కోర్టులలో న్యాయ మూర్తులు బెయిల్ మంజూరు చేయడంతో సోమవారం బెయిల్ రావడంతో ఖమ్మం కారాగారం నుండి విడుదల అయినట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 98 రోజుల నిర్బంధం తర్వాత విడుదల అయ్యారని న్యాయ వాదులు ఎం సత్యనారాయణ, ఉమామహేశ్వరరావు, సింగ్ ఉపేందర్ లు రిస్కు తీసుకొని బెయిల్ మంజూరుకు కృషి చేశారని తెలిపారు. న్యాయవాదులకు, న్యాయమూర్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివాసి ముద్దుబిడ్డ విప్లవకారుడిగా ఎదిగి సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీకి కార్యదర్శి అయినట్లు పేర్కొన్నారు. అశోక్ అడవిలో పుట్టి, అడవిలో పెరిగి 1986 నుండి సాయుద దళాలల్లో సభ్యుడిగా,కమాండర్ గా పని చేశాడు,సిన్సియర్ గా ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశాడు. తన నిబద్ధత పట్టుదల, క్రమశిక్షణ, అంకిత భావాన్ని గుర్తించిన పార్టీ క్యాడర్ తనను



తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నారు. దీనితో ఆ పార్టీ శ్రేణులు సంతోషాన్ని వెలిబుచ్చారు.

# ప్రేమేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**- డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఇన్చార్జి కొండపూర్ జగన్**

**- స్టేట్ కౌన్సిలింగ్ నెంబర్ కొనతం పెంటయ్య**



**కురవి, మే 21(పిసీడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రం కార్యాలయంలో మండల అధ్యక్షులు శ్రీరామోజు నాగరాజు అధ్యక్షతన ఉమ్మడి వరంగల్ - ఖమ్మం - నల్గొండ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించడం అయినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఇంచార్జి కొండాపూర్ జగన్ విచ్చేసి వారు మాట్లాడుతూ ఈ నెల 27 వ తేదీన జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల గురించి వివరిస్తూ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి (1) మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అదే విధంగా ప్రచారం చేయాలని మోడీ చేసిన అభివృద్ధి ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ కు తెలియ చేయాలని పిలుపునిచ్చారు. అలాగే గ్రాడ్యుయేట్ ఓటర్లను కలవడం జరిగిందన్ని తెలిపారు.స్టేట్ కౌన్సిల్ నెంబర్ కొణతం పెంటయ్య , జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న, డోర్నకల్ కన్వీనర్ వెంకట్ రెడ్డి, జిల్లా నాయకులు బుల్లెట్ కృష్ణ , బుడిగ భద్రి మరియు కో ఆర్డినేటర్స్ బుక్క శంకర్ రావు, కోడి రామకృష్ణ, కొణతం వెంకటేష్ , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోగినపల్లిలో సువార్త మహొత్సవములు



**ఖమ్మం/ముదిగొండ, మే 21 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** మండలం గోగినపల్లి గ్రామంలో సువార్త మహొత్సవములు ఘనంగా నిర్వహించారు. దేవుని మహా కృపను బట్టి ఆ గ్రామం లో ఉన్న అనేకులకు దేవుని సువార్త అందించడం జరిగినది . ముఖ్య ప్రసంగితులుగా ఖమ్మం జిల్లా మహాసేన పాస్టర్స్ ఫెలోస్ అధ్యక్షులు మరియు అమ్మ ట్రస్ట్ వ్యవస్థాపకులు బ్రదర్ మంద సంజీవరావు ప్రజలు ఉద్దేశించి లూకా సువార్త 19వ అధ్యాయంలో నుండి జకరయ్య గురించి మాట్లాడడం జరిగినది . యేసు ఎవరో అని చూడబోతున్న జక్కయ్య కు ఏసుప్రభులు వారేజక్కయ్యను చూసి నేడు నీ ఇంటికి రక్షణ అని చెప్పిన మాటను ప్రజలను ఉద్దేశించి మాట్లాడినాడు కీర్తన 65 అధ్యాయము4 వ వచనం నుండి దేవుడు సన్నిధిలో ఏర్పరచబడిన వారి ధన్యులుగా మార్చబడుతరని దేవుని మందిరంలో నివసించు వారు తృప్తి పరచబడుదురని ప్రజలకు మంచి మాటలు చెప్పి మారుమనస్సు రక్షణలోనికి నడిపించాలని ఏసు ప్రభు ఒక్కడే రాక్షసుడు అని ఏసుప్రభు ఒక్కడే మరణించి తిరిగి లేచాడని ప్రజలకు ఈత బోధ నేర్పి దేవుని వైపు తిరగాలని ఇలాంటి సువార్త కూడికలు అనేకమైన కార్యక్రమాలు చేయాలని మాట్లాడడం జరిగినది. దైవజనులు ఎల్ జయ రాజు , స్థానిక సేవకుడు ప్రభుదాస్. దానియేలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు చెరువులో పడి బాలుడు మృతి

**బయ్యారం,మే 21(పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలోని దామర చెరువులో ప్రమాదవశాత్తు పడి నీటిలో మునిగి అంబేడ్కర్ నగర్కు చెందిన జినక లక్ష్మినారాయణ,రేణుక దంపతుల కుమారుడు జినక గౌతమ్ (16) మంగళవారం మృతి చెందాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు మృతుడు గౌతమ్ జిల్లా కేంద్రంలోని బిసి వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో 8 వ ,తరగతి పూర్తి చేసి 9వ ,తరగతికి చేరుకున్నట్లు తెలిపారు. రోజు మాదిరిగానే అటుగా వెళ్లిన ఇంటికి తిరిగి రాక పోవడ ంతో కాలనీ వాసులు,స్థానికులు గమనించి చెరువులో వెతకగా అప్పుడే పడిన బాలుడు కొన ఊపిరితో ఉండవచ్చని మహబూ బాబాద్ ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలుపడంతో మృతుడి తల్లి,దండ్రులు ఇతర కుటుంబ సభ్యులు,కాలనీ వాసులు కన్నీరు మున్నీరుగా విలపించారు. దీనితో కాలనీలో విశాదఛ్ఛాయలు నెలకొన్నాయి. దీనిపై పోలీసు లు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రవికుమార్ తెలిపారు.



# ఘనంగా రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి వేడుకలు

- రాజీవ్ గాంధీ జీవితం దేశానికి ఆదర్శప్రాయం
- రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు
- ప్రపంచ శాంతి నెలకొల్పేందుకు కృషి చేసిన వ్యక్తి
- స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేసిన గొప్ప మహనీయుడు
- కేంద్రం నుండి నేరుగా స్థానిక సంస్థలకు నిధులు అందించేందుకు మార్గం సుగమం చేశారు
- అన్నివర్గాల ప్రజలకు మత స్వేచ్ఛ కల్పించారు
- భారత దేశంలో సాఫ్ట్వేర్ రంగానికి పునాది బాటలు వేశారు
- ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి









**సంగెం, మే 21 (పిసిడబ్ల్యూ న్యూస్):**దేశానికి దిశ నిర్దేశం చూపిన మార్గదర్శకుడని,ఆధునిక భారతదేశానికి పునాదులు వేసి,అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి ఆఖరి క్షణం వరకు దేశం కోసమే బ్రతికిన మహనీయుడని వారు మాట్లాడారు.సంగెం మండల కేంద్రంలో మంగళవారం రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి సందర్భంగా ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చోల్లేటి మాధవరెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి మాట్లాడుతూ.... భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకను మే 21న ప్రతి ఏటా ఉగ్రవాద వ్యతిరేక దినంగా జరుపుకుంటారు. 1991లో తమిళనాడులోని శ్రీపెరంబుదూర్‌లో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న రాజీవ్ గాంధీ.. లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం ఆత్మాహుతి దాడిలో హతమయ్యారు. ఆత్మాహుతి బాంబర్ బెల్ట్ బాంబును ప్రయోగించారు. రాజీవ్ గాంధీతో పాటు అక్కడున్న పలువురు హతమయ్యారు.రాజీవ్ గాంధీ శ్రీపెరంబుదూర్ ఎన్నికల సభలో పాల్గొనేముందు ప్రజల అభివాదాలను స్వీకరిస్తూ ముందుకు వెళుతున్నారు. ఈ సమయంలో తన దుస్తులలో పేలుడు పదార్థాలను దాచుకున్న లిబరేషన్ ఆఫ్ తమిళ్ టైగర్స్ ఈలం (ఎల్‌టీటీఈ)కు చెందిన మహిళా సభ్యురాలు రాజీవ్ గాంధీ పాదాలను తాకి, బాంబును పేల్చివేసింది. వెంటనే ఒక్కసారిగా పెద్ద శబ్ధంతో పాటు భారీ ఎత్తు పొగ బెలూన్‌లా పైకి లేచింది. ఈ ఘటనలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీతో సహా పలువురు అక్కడికక్కడే మృతిచెందారు. పెద్ద సంఖ్యలో జనం గాయపడ్డారు దేశం కోసం తను ప్రాణాలర్పించారని ఆమె అన్నారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాధవరెడ్డి మాట్లాడుతూ.....రాజీవ్ గాంధీ ఆనాడు చేపట్టిన కార్యాచరణ వల్లే నేడు దేశం సాంకేతిత రంగంలో విప్లవాత్మకమైన మార్పులు సాధించగలిగిందని,రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా అమెరికాలోని న్యూయార్క్?లో టైమ్స్ స్క్వేర్ వద్ద ఆయనకు నివాళులు అర్పిస్తున్నారు. దిల్లీ నుంచి గల్లీ వరకు నిధులను తీసుకురావటానికి కార్యాచరణను తీసుకున్న గొప్ప వ్యక్తి రాజీవ్ అని కొనియాడారు. గ్రామాల్లో స్వరాజ్యం తీసుకురావటానికి రాజీవ్ గాంధీ ఎంతో కృషి చేశారని, భారతదేశాన్ని సాంకేతిక రంగంలోకి తీసుకెళ్లి, 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించి యువతను దేశ నిర్మాణంలో భాగస్వామ్యం చేసిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని గుర్తు చేశారు. అనేక అసాంఘిక శక్తులు, దేశ విచ్ఛిన్నానికి మతం, కులం, ప్రాంతం పేరుతో ఇబ్బందులు కలిగించే పరిస్థితుల్లో ఆయన దేశ ఐక్యత కోసం ప్రాణాలు అర్పించారని తెలిపారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా శాంతిని కాపాడటానికి కాంగ్రెస్ కార్యకర్తలు బాధ్యత తీసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. రాజీవ్ గాంధీ వర్ధంతిని ఉగ్రవాద వ్యతిరేక దినంగా పాటించారని ఆయన పేర్కొన్నారు.మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగాం రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆగపాటి రాజు, ఎస్సిసెల్ అధ్యక్షులు గుండేటి రాజు, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు గుండేటి శ్రీకర్, మండల సీనియర్ నాయకులు పులి సాంబయ్య, మహిళా నాయకురాలు అప్పల కవిత ఆగపాటి రామకృష్ణ, మునుకుంట్ల మోహన్, నల్లతీగల రవి, ఎండీ షేకీల్, చెల్కలపెల్లి అనిరుద్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పవన్ కార్తీక్, ఎండీ ఖాజా పాషా, కుంటపల్లి గ్రామ అధ్యక్షులు పెంతల ప్రతాప్, జన్న యాకయ్య, మెట్టుపల్లి రాజులు పాల్గొన్నారు.

## మహేష్ కుటుంబాన్ని ఆదుకున్న కాంగ్రెస్ నాయకులు...

**- మానవతా దృక్పథంతో సహాయం...**



**మరిపెడ, మే 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఉల్లెపల్లి గ్రామం లో ఈ మధ్య కాలంలో గుండె మహేష్ హఠాత్తు మరణానికి సంతాపం తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు వెంకన్న మృతుని మహేష్ కి ముగ్గురు పిల్లలు ఉన్నారు వారి కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సాయం మరియు అర క్వింట రైస్ ఇచ్చిన వారి కుటుంబానికి భరోసానిచ్చారు వారి తో పాటు పార్టీ నాయకులు బెత్తమల్ల శ్రీను , ఉల్లోజు జానయ్య, గోరంట్ల విష్ణు, బొడ్డుపల్లి నాగరాజు, మాచర్ల బిక్షపతి, నవిలా సావిత్ర, చింతోజు ధనమ్మ, బంటు కర్ణాకర్, బొడ్డు ఉపేందర్, బొడ్డు వీరన్న, గోరంట్ల రామయ్య, మన్నెం నరేష్,బంటు కృష్ణ,ఉల్లెందుల ప్రభాకర్, కోల వీరన్న,బొడ్డు గురు బాబు, మన్నెం మల్లేష్, చలమల్ల మహేష్ రెడ్డి, మద్దోజు మురళి, బొడ్డు సురేష్, మరియు యూత్ నాయకులు కాలని వాసులు గ్రామ పెద్దలు ఉన్నారు.

## నేడు పరకాలలో 11 కె.వి ఫీడర్ లైన్ మరమత్తుల దృష్ట్యా విద్యుత్ నిలుపుదల

**పరకాల, మే 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మండలంలోని మలకపేట గ్రామంలో నేడు (బుధవారం) సాయత్రం తేదీ 22/05/24. 3:00 గంటల నుండి 5.00 గంటల వరకు గ్రామంలోని 11 కెవి ఫీడర్ లైన్ మరమ్మత్తులు జరుగుతున్న దృష్ట్యా, మలకపేట గ్రామంలో విధ్యుత్ నిలిపి వేయడం జరుగుతుందని, కావున గ్రామస్తులు, ప్రజలు సహకరించాలని ఏఈ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

## రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణ్యాం

**మేడ్చల్ మల్కాజ్గిరి, మే 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత రత్న,భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పా రామరావు ఆధ్వర్యంలో దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గాంధీ విగ్రహం ప్రాంగణంలో రాజీవ్ గాంధీ కి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారత దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోగుల సరిత వెంకటేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ సామల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏనుగు సంజీవ రెడ్డి, కౌన్సిలర్ లు ముప్ప శ్రీలత,వరగంటి వెంకటేష్,పాండల అనురాధ, మున్సిపల్ మహిళ అధ్యక్షురాలు జూపల్లి శోభ రాణి, యూత్ అధ్యక్షుడు సుమేష్, మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాస్టట్టి శ్రీను, బీసీ అధ్యక్షుడు పోతరాజు రాములు, నవీన్ గౌడ్, చీర శ్రీను, దిలీప్, మున్సిపల్ మహిళ నేత గుజ్జుక నర్మద పరుశురాం, జనార్దన్ రెడ్డి, సులోచన, బ్రహ్మ మ్, బండి యాదగిరి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిరిసిల్ల శ్రీను, దాసరి కృష్ణ రెడ్డి, వెంకట్ రెడ్డి, సంజయ్, మనోజ్, ప్రసాద్, శ్రవణ్, హరీష్, వంశీ, ప్రశాంత్ , గౌస్ భాయ్, కిశోర్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యధిక మెజార్టీతో గెలిచిన డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్‌కి మంత్రి పదవి ఇవ్వాలి

**- మరిపెడ మండల కాంగ్రెస్ యువజన నాయకుడు జరుపుల విజయ్ నాయక్**

**మరిపెడ, మే 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో లంబాడా గిరిజన సమాజంలో 12% లంబాడ సింగిల్ లార్జెస్ట్ కమిటీ అయిన లంబాడి సామాజిక వర్గానికి ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలనలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో లంబాడ సామాజిక వర్గానికి ఒక గిరిజన మంత్రిగా ప్రకటించాలి. అది కూడా డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ డాక్టర్ రామచంద్రనాయక్ కేటాయించాలి. ఎందుకంటే మహబూబాబాద్ జిల్లాలో గిరిజనలు అత్యధికంగా ఉన్నారు. అదేవిధంగా డోర్నకల్ నియోజకవర్గం నుండి ఎన్నో కష్టాలు అనుభవించి ప్రజలకు అండదండంగా ఉంటు ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సంక్షేమ దేహంగా భావించిన డాక్టర్ రామచంద్రనాయక్ కి ప్రజలు అత్యధిక మెజారిటీతో ప్రజల యొక్క ఆశీస్సులతో సుమారు 53131 మెజారిటీతో గెలవడం జరిగింది. అదేవిధంగా ప్రజాపాలనలోని 6



గ్యారెంటీ నుండి నాలుగు గ్యారంటీ లు ప్రభుత్వం అమలు చేయడం జరిగింది. దానికి తెలంగాణ గిరిజన ప్రజల పక్షాన ప్రభుత్వానికి ప్రత్యేకత కృతజ్ఞతలు తెలుపుతున్నాము. డాక్టర్ రామచంద్రనాయక్ లాంటి నాయకుని గిరిజన మంత్రి పదవి కేటాయిస్తే ఎన్నో సేవలు చేస్తూ జాతి కోసం సమాజం కోసం ఎన్నో అభివృద్ధి పనులు తీసుకువచ్చి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకో వస్తారని భావిస్తున్నాము. కాబట్టి గౌరవనీయులు తెలంగాణ



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గారికి, మరియు తెలంగాణ ప్రభుత్వానికి, మంత్రివర్గానికి గిరిజన జాతి తరపున డాక్టర్ రామచంద్రనాయక్‌కి గిరిజన మంత్రి పదవి కేటాయించాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో మరిపెడ మండల కాంగ్రెస్ యువజన నాయకులు జరుపుల విజయ్ నాయక్,నరేష్, జితేందర్ నాయక్, రమేష్, సతీష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్ట్ టైం అధ్యాపకులు చేపట్టిన సమ్మె ఆరవ రోజు..

**హనుమకొండ ప్రతినిధి, మే 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాకతీయ యూనివర్సిటీలో వివిధ విభాగాలలో వారానికి 16 పీరియడ్ల వర్క్ లోడుతో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె మంగళవారంతో ఆరవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వై రాంబాబు మాట్లాడుతూ.. పార్ట్ టైం అధ్యాపకులు చాలీచాలని జీతాలతో పని చేస్తూ ఆరు నెలలకే వచ్చే జీతాలతో పని చేస్తూ ఇటు కుటుంబాన్ని పోషించలేక, అటు బయట చెప్పుకోలేక మనోవేదనకు గురైన వారు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు పార్ట్ టైం అధ్యాపకులు ఎలాంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందకుండా పదవి విరమణ పొందడం దురదృష్టకరమని, కొందరు పార్ట్ టైం అధ్యాపకులుగానే మరణిస్తే



కనీసం కనుకరించని అధికారులు ఉన్నారని తెలిపారు. పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్టు అధ్యాపకులుగా కన్వర్షన్ చేయాలని ప్రధాన డిమాండ్ ను గత 13 సంవత్సరాల గా పోరాడు తున్నామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు వారి సమస్యను పరిష్కరించాలని, లేనియెడల ఈ సమ్మె ఇలాగనే కొనసాగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణ సుమంత్, డాక్టర్ భాగ్యమ్మ, డాక్టర్ దేవోజీ, డాక్టర్ ఫణి, డాక్టర్ నరేందర్, డాక్టర్ కళ్యాణి ప్రియా, డాక్టర్ సంధ్య, డాక్టర్ సురేష్, డాక్టర్ బక్కి శ్రీనివాస్, డాక్టర్ కిరణ్, డాక్టర్ సుధీర్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ రవీందర్, డాక్టర్ జాస్మిన్, డాక్టర్ శ్యాంసుందర్ చారి, డాక్టర్ మయూరి, డాక్టర్ వాణిదేవి, డాక్టర్ సృజన, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ రజనీకాంత్, డాక్టర్ వినోద, డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ స్వామి శరన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్గిల్ రాంబాబు'కు టీటీఏ ఆహ్వానం

**- సేవా కార్యక్రమాలను మెచ్చిన అమెరికన్ అసోసియేషన్**
**- ఈ నెల 24న వాషింగ్ టన్‌లో టీటీఏ మహాసభలు**
**- హాజరుకానున్న గాదె రాంబాబు**

**మరిపెడ, మే 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు, కార్గిల్ సెంటర్ వ్యవస్థపక అధ్యక్షుడు గాదె రాంబాబుకు తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ తరపున మహాసభలకు హాజరవ్వాల్సిందిగా గౌరవ ఆహ్వానం పంపించింది. వాషింగ్ టన్ అసోసియేషన్ మెగా కన్వెన్షన్ సెంటర్లో అధ్యక్షుడు వంశీ రెడ్డి కంచరకుంట్ల ఆధ్వర్యంలో మే 24 నుంచి 26 వరకు అగ్రరాజ్యంలో నిర్వహిస్తున్న మహాసభలకు ఆయన హాజరు కానున్నారు. తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టీటీఏ) ప్రముఖ జాతీయ స్వచ్ఛంద సంస్థ యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో, నివసిస్తున్న తెలుగు సమాజానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అమెరిక, పలు దేశాల్లో ఈ సంస్థ సమాజ సేవ, అమెరికాలో తెలుగు వారి పరిరక్షణ సంస్కృతి సామాజిక కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతోంది. అందులో భాగంగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామానికి చెందిన గాదె రాంబాబు చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి వాషింగ్ టన్ లో ఈ నెల 24 నుంచి 26 వతేదీ వరకు జరిగే ఈ మహాసభలకు హాజరవ్వాల్సిందిగా ఆహ్వానం పంపించింది. అమెరికన్ దేశాల్లో అతిపెద్ద సంస్థ అయిన టీటీఏ ద్వైవార్షిక సమావేశానికి పలు దేశాల నుంచి ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, సామాజిక కార్యకర్తలు, కళాకారులు,



హాజరుకానున్న ఈ సభ నుంచి ఆహ్వానం అందటం సంతోషంగా ఉందని, తాను చేసిన సేవలను గుర్తించి ప్రపంచంలోనే పేరు గాంచిన సంస్థ గౌరవంగా పిలువటం తనకు గర్వించదగ్గ విషయమని గాదె రాంబాబు అన్నారు. ఈ అకాడెమియా ఉత్తర అమెరికా, భారతదేశం అంతటా చాలా మంది తెలుగు ప్రజలు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాంబాబు సంస్థ అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు.

# ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి బరిగెల దుర్గా ప్రసాద్ మహారాజ్‌ని అధిక మెజారిటీతో గెలిపించండి

**- ధర్మ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కేడల ప్రసాద్ పటేల్**

**హనుమకొండ ప్రతినిధి, మే 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఈనెల 27న వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో ఉస్మానియా విద్యార్థి ఉద్యమ నాయకుడు బరిగెల దుర్గా ప్రసాద్ మహారాజ్ కు మొదటి(1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు. మంగళవారం వరంగల్ జిల్లా, కేంద్రంలోని ఎంజీఎం ఆవరణ లో ఉన్న మ్యూజికల్ గార్డెన్ ముందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా రీజియన్ ఇన్చార్జి మేకల సుమన్ డిఎస్పీ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కేడల ప్రసాద్ హాజరై మాట్లాడుతూ... పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మా పార్టీ నుండి ఉస్మానియా విద్యార్థి ఉద్యమ నాయకుడు బరిగెల దుర్గా ప్రసాద్ మహారాజ్ పోటీ చేస్తున్నారని, వారి 11 వ సీరియల్ నంబర్ పై మొదటి(1) ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని గ్రాడ్యుయేట్లను కోరారు. ప్రస్తుతం మూడు ప్రధాన పార్టీలలో బిజెపి, భారాస పార్టీ లు రెండూ రెడ్డి సామాజిక వర్గానికి సీట్లు కేటాయించి దళిత బహుజనుల రాజ్యాధికార కాంక్ష ను తుంగలో తొక్కాయని, ఇక పోతే... కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న కు గత ఎన్నికల అఫిడవిట్ లో ఒక్క రూపాయి కూడా ఆస్తి లేదని ప్రకటించాడని, చాయకే పైసల్లెవు... ప్రతీ



ఒక్కరూ చా య్ పైసలు దానం చేయాలని అడుక్కున్న మల్లయ్య కు. పోయేటప్పుడు నాతో ఒక్క రూపాయి కూడా రాదు ఒక్క అంగీ లాగు తోనే పోతా అన్న మల్లయ్య కు మరీ ఈ ఎన్నికల వరకే కోట్ల రూపాయల విలువ చేసే ఆస్తులు, ఎక్కడి నుండి వచ్చాయో ప్రజలకి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు..? ఈ చదువుకున్న మేధావులు తలచుకుంటే సాధించ లేనిది ఏదీ లేదని,పట్టబధ్రులు వేసే ఓటు అనే ఆయుధం ద్వారా మాత్రమే భారత దేశ ప్రగతిని సాధించ వచ్చునని, తద్వారా రాజ్యంగాన్ని కాపాడవలసిన అవసరం మనకు ఉందని,దళిత బహుజన రాజ్యాధికారం సాధించాలంటే సదువుకున్న విద్యావంతులు అందరూ విజ్ఞానవంతులు గా ఆలోచించి మూడు ప్రధాన ప్రధాన పార్టీల అభ్యర్థులను ఓడించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాల రీజనల్ ఇన్చార్జి మేకల సుమన్ మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో మూడు ప్రధాన పార్టీల అభ్యర్థుల రాజకీయ ఎజెండా అగ్ర వర్ణాల అధికార దాహం మాత్రమే అని, కానీ మా అభ్యర్థి దుర్గా ప్రసాద్ అబేద్కర్, పూలే, సావిత్రీ బాయి పూలే, కాన్షీరాం కలలు కన్న మెజార్టీ ప్రజలైన దళిత, బహుజన రాజ్యాధికారం మాత్రమేనని అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికల కరప్రత్రాలు, పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిఎస్పీ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా రీజినల్ ఇన్చార్జి మేకల సుమన్ తో పాటు వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కేడల ప్రసాద్ పటేల్, జిల్లా నాయకులు కట్కూర్ సునీల్, రొడ్డ మురళీ కృష్ణ, సిలువేరు రవీందర్, శివ,పూర్ణ చందర్, దామెర శ్రావన్, అరుణ్, ఠాగూర్ వంశీ,ఇళ్ళందుల సుమన్ పవన్,తరుణ్, నాగరాజు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు రాజకీయ పార్టీలు సహకరించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**ములుగు, మే 21 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఈ నెల 27 తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారిని మాట్లాడుతూ వరంగల్ -ఖమ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు మే27వ తేదీ ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, జూన్ 5వ తేదీన కౌంటింగ్ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. పట్టభద్రుల ఉపఎన్నికలో 52 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు. సాధారణ ఎన్నికల మాదిరి మాక్ పోలింగ్ ఉండదని, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో పోలింగ్ బాక్స్ ఓపెన్ చేసి చూపడం జరుగుతుందని, బాక్స్ మొత్తం ఖాళీగా ఉండాలని తెలిపారు. ఆ సమయంలో విడియో గ్రఫి చేసి తదుపరి పోలింగ్ బాక్సుని క్లోజ్ చేసి సీల్ వేయాలని, తర్వాత పోలింగ్ ను ప్రారంభించాలని



అన్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలు కులం మతం ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని ఓటర్లను ప్రలోభాలకు బెదిరింపులకు గురి చేయడం తప్పుడు ప్రచారాలు చేసే వారిపై కఠిన శిక్షలు విధించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పరిధిలో 17 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 10,299 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారని ఇందులో పురుష ఓటర్లు 6,587 మంది ఉండగా, మహిళా ఓటర్లు 3712 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు.పట్టభద్రుల ఉప ఎన్నికలకు విధులు కేటాయించిన సిబ్బందికి ఓటు హక్కు వినియోగానికి ఫారం 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో ఈ నెల 22వ తేదీన ఓటు హక్కు వినియోగించు కోవాలని తెలిపారు. 22వ తేదీన ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగానికి సమయం కేటాయించామని ఆమె అన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో పోలింగ్ మెటీరియల్ పంపిణీ, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 26వ తేదీన మెటీరియల్ ఇవ్వడం జరుగుతుందని, అదే రోజు పోలింగ్ కేంద్రాలకు చేరుకుని మరుసటి రోజు పోలింగ్ ప్రక్రియకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. వయోవృద్ధులు, దివ్యాంగుల సహాయార్థం పోలింగ్ కేంద్రాల్లో వీల్ చైర్లు అందుబాటులో ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఆర్డీఓ కే. సత్యా పాల్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సెక్షన్ సూపర్ ఇండెంట్, డిటి, పాల్గొన్నారు.

# కార్పొరేట్ లుక్ వచ్చేలా టాస్క్ భవనం ఆధునీకరణ

**- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పెద్దపల్లి జిల్లా, మే 21(పిసీడబ్ల్యూ న్యూస్):**కార్పొరేట్ లుక్ వచ్చేలా సకల సౌకర్యాలతో టాస్క్ భవనం ఆధునీకరణకు ప్రతిపాదనలను రివైజ్ చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను సూచించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణం లోని టాస్క్ భవనాన్ని పరిశీలించి టాస్క్ భవనం ఆధునీకరణ ప్రతిపాదనలపై అధికారులకు పలు సూచనలు చేశారు.పెద్దపల్లి టాస్క్ భవన ప్రతిపాదనలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివ్యాంగులకు కల్పించాల్సిన సౌకర్యాలు, గ్లాస్ డోర్, ఇతర ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ కార్పొరేట్ లుక్ వచ్చే విధంగా సకల సౌకర్యాలతో టాస్క్ భవనం ఆధునీకరణ జరగాలని, ఎంట్రెన్స్‌లో టాస్క్ చిహ్నంతో కూడిన గ్లాస్ డోర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. టాస్క్ భవనం



వద్ద దివ్యాంగుల కోసం అవసరమైన సదుపాయాలు కల్పించాలని, దివ్యాంగులకు ప్రత్యేక టాయిలెట్ లు, ర్యాంపు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. విద్యుత్ సరఫరాకు సంబంధించి మంచి నాణ్యతతో కూడిన ఎలక్ట్రిక్ ప్యానెల్ బోర్డులను వినియోగించాలని, ఫ్లోరింగ్ లుక్ వచ్చే విధంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. టాస్క్ భవనంలో కిటికిల వద్ద గ్లాసెస్, ఏ.సి, ఫ్యాన్ లు, లైట్ లు, దోమల మెష్ ఏర్పాటు చేయాలని, టాస్క్ భవనం ప్రాంగణాన్ని నిర్దేశించుకొని కాంపౌండ్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. కాంపౌండ్ ఫెన్సింగ్ లోపల టాస్క్ భవన ప్రాంగణంలో గార్డెనింగ్, టాయిలెట్ లు ఏర్పాట్లు చేయాలనీ, బయట ఉడెన్ టేబుల్స్ ఏర్పాటు చేయాలని, ఉడెన్ టేబుల్స్ శిక్షణా తరగతుల నిర్వహణకు ఉపయోగపడే విధంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు.టాస్క్ ప్రాంగణంలో ఉన్న చెట్లను తొలగించకుండా వాటిని వినియోగిస్తూ టాస్క్ భవనాన్ని ఆధునికరించే విధంగా, కొత్త డోర్లు ఏర్పాటు, దివ్యాంగుల కోసం అవసరమైన సదుపాయాలు కల్పించే విధంగా ప్రతిపాదనలు రివైజ్ చేసి సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో ఉమ్మడి కరీంనగర్ జిల్లా టాస్క్ మేనేజర్ గంగా ప్రసాద్, పి.ఆర్. డి. ఈ. శంకరయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపు ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ జిల్లా, మే 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** జూన్ 4న నిర్వహించే పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపు ఏర్పాట్లను మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ తో కలిసి పట్టణంలోని బస్టాండ్ దగ్గరలోని సోషల్ వెల్ఫేర్ జూనియర్ బాలికల కళాశాలలో కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లపై ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా ఓట్ల లెక్కింపు కి అవసరమైన ఏర్పాటును, చేయాలన్నారు. ఈ నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ సెంటర్లను, ఆయా సెగ్మెంట్ల వారీగా ఓట్ల లెక్కింపు సంబంధిత ఏర్పాట్లలో బాగంగా గదులు, వసతుల మ్యాపులను కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ నిశితంగా పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. భద్రతాపరమైన అంశాలను పరిశీలిస్తూ, ఏర్పాట్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ లు, కౌంటింగ్ హాళ్ల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు, తాగునీరు, విద్యుత్, వసతి, ఫ్యాన్లు, లైట్లు పని చేస్తున్నాయా లేదా అన్నది పక్కాగా నిర్ధారణ చేసుకోవాలని ప్రత్యామ్నాయంగా జెనరేటర్ సదుపాయాన్ని కూడా అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. కౌంటింగ్ టేబుల్స్, కౌంటర్లు, కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి, అభ్యర్థులు,ఏజెంట్ల రాకపోకల కోసం మార్గాలను,సూచికల బోర్డ్ లు పాత్రికేయుల కొరకు మీడియా సెంటర్ ఏర్పాటు ఇతర సదుపాయాలకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించి జిల్లా కలెక్టర్ అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సీసీ కెమెరాల నిఘాలో నిరంతరం పర్యవేక్షణ జరపాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ద్వారం సీల్, తాళాలను పరిశీలించారు. 24 గంటలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్లు లోకల్ బాడీస్, రెవెన్యూ లెనిన్ వత్సల్ టొప్పో, డేవిడ్ మహబూబాబాద్, మహబూబాబాద్ డి.ఎస్.పి తిరుపతిరావు ఆర్డీఓ ఎల్.అలివేలు, డిప్యూటీ సీ.ఈ.ఓ నర్మద, డి.ఏ.ఓ హరిప్రసాద్, సి.ఐ దేవేందర్, ఆర్.ఐ కృష్ణ ప్రసాద్, స్ట్రాంగ్ రూమ్ ఇంచార్జ్ డిప్యూటీ తహసీల్దార్ జర్పుల సుధాకర్ నాయక్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులను ఓడించాలి

**- బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్**

**గీసుగొండ, మే 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ - ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి మద్దతుగా వరంగల్ జిల్లాలోని, పరకాల నియోజకవర్గం, గీసుకొండ మండలం, గ్రేటర్ వరంగల్ 15 వ డివిజన్ మొగిలిచర్ల లో బిజెపి డివిజన్ అధ్యక్షులు బిల్లా రమేష్ ఆధ్వర్యంలో మొగిలిచర్ల లో ఉన్న ఎమ్మెల్సీ ఓటర్స్, ప్రైవేట్ టీచర్స్, ప్రభుత్వ ఉద్యోగులు, డిగ్రీ అయిపోయి ఎమ్మెల్సీ ఓటు ఉన్న అభ్యర్థుల ఇండ్లకు వెల్లి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు ఎందుకు వేయాలో వివరిస్తూ పాంప్లెంట్ ఇస్తూ, డోర్ స్టిక్కర్ వేస్తూ కలవడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్ విచ్చేసి మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి చింతపండు నవీన్, అలియాస్ తీన్మార్ మల్లన్నకు ఓటు వేసిన, బి ఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి ఓటు వేసిన అవి మురికి కాలువలో వేసినట్టేనని అన్నారు. తీన్మార్ మల్లన్న గెలిసిన, ఏనుగుల రాకేష్ రెడ్డి గెలిచిన డిగ్రీ పట్టబద్రులకు, ప్రైవేటు ఉద్యోగస్తులకు, ఒరిగేది ఏమీ లేదని, వీరి వల్ల ప్రయోజనం ఏమి ఉండదని అన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి గెలిస్తే ప్రైవేట్, ప్రభుత్వ, డిగ్రీ అయిపోయి నిరుద్యోగులుగా ఉన్న వారికి ప్రయోజనం చేకూరుతుందని




తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. కావున ప్రతి బిజెపి కార్యకర్త, బిజెపి నాయకులు భారతదేశ సరిహద్దు సైనికుల వలె గుజ్జుల పేమేంద్ర రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు శ్రమించి పనిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఆడెపు రమేష్, సొసైటీ డైరెక్టర్ లెంకలపల్లి స్వామి, రాచమల్ల వీరస్వామి, రాధారపు మల్లికార్జున్, కునమల్ల రవి తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# పెండింగ్ భూసేకరణ పూర్తిపై ప్రత్యేక దృష్టి

**- పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**



**పెద్దపల్లి జిల్లా, మే 21(పిసిడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలో వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల క్రింద చేపట్టాల్సిన పెండింగ్ భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో పెండింగ్ భూ సేకరణ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ పెద్దపల్లి, మంథని డివిజన్ కు సంబంధించి జాతీయ రహదారుల నిర్మాణం, సింగరేణికి సంబంధించి ఆర్.జీ 1, 2, 3లలో పెండింగ్ లో ఉన్న భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అదనపు కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో మంథని,పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారులు హనుమా నాయక్, బి గంగయ్య, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జిల్లా అధికారి శ్రీనివాస్, సింగరేణి అధికారులు, తహసిల్దార్ లు, డిప్యూటీ తహసిల్దార్లు సంబంధితఅధికారులు, పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది అంకిత భావంతో పని చేయాలి

**- జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్ కళావతి బాయి**



**మహబూబాబాద్ జిల్లా, మే 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** వైద్య ఆరోగ్యశాఖలో క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి కళావతి బాయి అన్నారు.మహబూబాబాద్ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలోని అంబేద్కర్ నగర్ నందు గల ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం (ఉపకేంద్రము)ను సందర్శించి మాట్లాడుతూ ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలో సి సెక్షన్ కాన్పులు ఎక్కువగా అవుతున్నట్లు గుర్తించి సి సెక్షన్ కాన్పులను తగ్గించుటకై వైద్య ఆరోగ్య సిబ్బంది, తల్లుల సమావేశంలో గర్భిణీ స్త్రీలకు మరియు వారి బంధువులకు సాధారణ ప్రసవాల వలన చేకూరే ప్రయోజనాలను సిబ్బంది వివరించాలని పేర్కొన్నారు. అంతేకాకుండా ఆరోగ్య కేంద్ర పరిధిలోని క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు, అంబేద్కర్ నగర ప్రజలు కేంద్రమునకు సరియైన భవనం లేక ఇరుకు గదలలో నిర్వహిస్తున్నారని దానికి ఒక ఉప కేంద్ర భవనమును నిర్మిస్తే ఇక్కడి ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని, ఆవేదన వ్యక్తం చేస్తూ భవన నిర్మాణము కొరకు స్థలం కేటాయించాలని అడుగగా, వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి సమాధానం ఇస్తూ ఈ విషయాన్ని రెవెన్యూ అధికారుల దృష్టికి, మునిసిపల్ అడ్మినిస్ట్రేటివ్ దృష్టికి మరియు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి ఉపకేంద్ర భవనమునకు స్థలం కేటాయించేటట్లు ప్రయత్నం చేస్తానని తెలిపారు.అంబేద్కర్ నగర పరిధిలోని ప్రజలు రోజువారి కూలీ చేస్తూ జీవనాధారం పొందుతున్నారని మహబూబాబాద్ జిల్లా లోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నందు అన్ని రకాల ప్రత్యేకమైన వైద్యులు అందుబాటులో ఉన్నారని ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను వినియోగించు కోవాలని, ప్రైవేటు ఆసుపత్రుల మీద ఆధారపడకూడదని ఆమె అన్నారు.అనంతరం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాక కార్యలయం లో ఆశా నోడల్ పర్సన్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాకాధికారి మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాను అన్ని ఆరోగ్య కార్యక్రమాలలో అగ్ర బాగాన వుంచాలని, మాతృ మరణాలు, శిశు మరణాలు జరగకుండా చూడాలని, ఆరోగ్య కేంద్ర పరిధిలో జరుగుతున్న గర్భస్రావాల పైన నిఘా ఉంచాలని, ఆసుపత్రి ప్రసవాలను ప్రోత్సహించి, సాదారణ ప్రసవాల పైన ప్రజలలోమరియు గర్భిణీ స్త్రీల కు అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ బిందుశ్రీ, జిల్లా ఉప మాస్ మీడియా అధికారి కొప్పుప్రసాద్, డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, ఎన్‌హెచ్ఎం డిపిఎంఓ రుక్కుద్దీన్, ఆశా నోడల్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

